REGISTERED NO. 111[illegible]

విడి ప్రతి అణా.

ANDHRA PATRIKA DAILY.

Post Box No. 212 — Founder - K. NAGESWARA RAO — Telephone No 2544

సంపుటము ౨౫ | చెన్నపట్టణము 1938-వ సం॥ అక్టోబరునెల 27-వ తేది గురువారము | సంచిక ౧౭౩

Vol. 25 | MADRAS THURSDAY 27th OCTOBER 1938 | No. 173

అండోనా పర్షియల్ బాంక్ లిమిటెడ్ మద్రాసు.

ఎదిగిన మూలధనము రు 25,00,000
వసూలుచేయబడిన మూలధనము రు 21,25,000
ప్రకటింపబడిన మూలధనము రు 17,49,650

సురక్షితనిధులు గల బ్యాంకింగ్ వ్యాపారము జరుపబడును.

లివర్ వాచీలు రు 2-10-0 లకు

ప్రతి యేండ్లు పూచీయివ్వబడినవి గట్టి పనితనము, చక్కగా పైకు చూపు గడియారము. నుంచి లోకలు చదరం రు 2/10 పేలురకము రు 3/4 మిక్కిలి పేలురకము రు 3/12 గోల్డ్ కోటెడ్ రు 1/4 నాలుగు కోణములు కలవి రు 6/8 రోల్డ్ గోల్డ్ రు 7/4 పేలురకము రు 11/- పూచీయివ్వబడినది పోస్టేజి 8 అణాలు 3 కడియాలు కొంటే పోస్టేజు నిలోన్ ఆర్డర్లకు ముందుగ అడ్వాన్సు కలెను

ASTERN TRADING COY.
No 12204, Calcutta (See No 5.)

Take HEWLETT'S MIXTURE

హూలెట్స్ మిక్స్చరు సేవింపుడు

శక్తి, పసు జబ్బులు, కడుపు జబ్బులు వారింగను

అరువదియేండ్లకాలము పైగా గ్యాషధమని పేర్వడసినది.

అన్ని మంగుల దుకాణములలోను, జిల్లాలలో 4 ఔన్సులు, 10 ఔన్సులు సీసాలు దొరకును.

పాలసుగంధి లేహ్యము

గర్భకందిక్రీడమయినది. పువ్వు సీహరు, మేహ పొడుపులు, మచ్చలు, చర్మ రోగములు, ముఖవర్ణము, నల్లనోళ్ళు మొదలగు వానిని బంపించుటలో అద్వితీయమైనది

20 తోలా డబ్బీ రు 1-4-0 పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ, వేదాశ్రమము - వెలిగోడు - నెల్లూరు జిల్లా.

ఆయుర్వేదమాత్రలు

ధనాయనకాదు ముక్తాలు

అమృతాంజనము వారి

తామరతైలము

తామర, తీట, ఏనుగుగజ్జి, శోథ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలముచేసి చర్మమును శుభ్రపరచును. డబ్బి 1 కి 0-5-0.

మోహినీ తైలము

సువాసనగలిగి, మెదడుకు, కండ్లకుచలవజేయును, వెంట్రుకలు రాలకుండ నునుపు దేరి పెరుగును బుడ్డి 1 కి 0-8-0.

దంతచూర్ణము

పండ్లపోటును పోగొట్టి నోటిదుర్గంధమును పారదోలి పండ్లను తోముటకు బాగుగానుండును. డబ్బి 1 కి 0-2-0.

2½ రెట్లు యెక్కువ సిరాపట్టును. ఎంత సిరా యున్నది తెలుపును

అద్భుతమైన యీ శ్వాకల మును వైకి యెత్తి చూచినయెడల యెంత సిరా లోపలనున్నది స్పష్టముగా కనబడును.

వ్రాసికొనుచున్న మధ్యి సిరా అయిపోయి చిక్కుపడి నవసరము లేదు. ఎంత సిరా యున్నది కనుపడుటయే శాక దీనిలో ఏమూల కలములకంటె రెండున్నరరెట్లు ఎక్కువ సిరా పట్టును. ఇంగులో త్రిప్పవలసిన మరలుగాని తీయవలసిన యేర్పాట్లు గాని నేమియును లేవు.

ఇండియా, బర్మా, సిలోన్ దేశములలో ప్రతి మంచి కాగితపు అంగడి దొరకును.

Made in England by Mabie, Todd & Co., Ltd., Sunderland House, Curzon St., Mayfair, London, W 1

క్రొత్త VISOFIL Swan Pen



ఎల్లప్పుడు శ్వాకా ఇంకు(సిరా) వాడుము ఈ సిరాలో కలములు బాగా వ్రాయును. స్టీలుపాళీలకుగూడ వాడవచ్చును. బ్లూ-బ్లాక్ యింకు వివిధ రంగులలో దొరకును. ప్రత్యేకముగా పెద్దసైజులలోగూడ అమ్మబడును

1/2/37

గనేరియా

ఇంజక్షనులు, పిచ్చికారీలు లేకుండ మూడేదినములలో పోవును

సింకోసాన్

వాడుము. సీసా॥ 1-కి రు. 2—0—0

దుర్గా మెడికల్ హాల్

ట్రాయ్ పేట - బందరు

వెలువడెను! శ్రీ వేంకటపార్వతీశ్వరకవుల వెలువడెను!

నవీన పంచదశము

(1, 2 భాగములు)

నవలాలక్ష్మీమాల 1, 2 ప్రచురణములు క్రొనుపైన రేపగుపైండు
వెల ప్రతి 1-కి 12 అణాలు రవాణా ప్రతి 1-కి 9 అణాలు
ఏజంటాదారులకు, కంపెనీవారాదారులకు రక్కువధరలు వివరములకు వ్రాయుడు.

ఆంధ్రప్రచారిణీ, (లిమిటెడ్) కాకినాడ.

ప్రకటనదారులకు మంచి తరుణము

ప్రకటనరేట్లు తగ్గింపబడినవి

ఆంధ్ర దినపత్రికలోను వారపత్రికలోను చిన్న ప్రకటనలు (Classified advts) సింగిల్ కాలములో 3 లైనులకు రు 1-8 లకే ప్రచురింపబడును. ఇంతవరకు ఒక అంగుళము పొడుగు కాని ప్రకటనలు అంగీకరింపబడుటలేదు. కాని యిప్పటినుండి పైన తెలిపిన తగ్గింపు ప్రకటనలు 3 అంకెలకు రు 1-8-0 లు మాత్రమే చార్జీ చేయబడును. వివరములకు దిగువ అడ్రసుకు వ్రాసి తెలిసికొనుడు.

మేనేజరు,
ప్రకటనశాఖ,
ఆంధ్రపత్రిక, మద్రాసు.

వాల్ కార్ట్ సెంట్రిఫ్యూగల్ పంపులు



VOLKART BROS
ENGINEERS

వాల్ కార్ట్ బ్రదర్స్, ఇంజనీర్లు

మద్రాసు, బొంబాయి, కలకత్తా, లాహోరు, కరాచి, కొచ్చిన్, ట్యూటికారిన్, కోయంబత్తూరు, బెంగుళూరు, అలప్పి.

(టీకా తాత్పర్య శేషా, సారాంశ సహితము)

శ్రీ కా. నాగేశ్వరరావుగారు

చిరకాలము శ్రమించి, టీకా, తాత్పర్య, విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా గమించియున్నారు. అందమైన గ్లేజ్ కాగితములమీద ముచ్చటగా ముద్రింపబడియున్నది 550 పుటల గ్రంథము ఖద్దరుసుడ్డబైండు. గీతాధ్యయనము చేయువారికి మహోపకారకమైన పుస్తకము. వల ఒకరూపాయ మాత్రమే

కాపీలు మా ఏజంట్లవద్ద దొరుకును.

కలగువారు— మేనేజరు,
ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు

లకోటా ప్రశ్నలు

మా పిల్లవగలోని ప్రశ్నలకు ఫలితములు 1-8-0 సంలో ఫలితం తెలపబడును. 1-12-0 వ్యవహారిలో జాతకం వ్రాయుటకు 4-8-0 శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, సేమాని సోమేశం శర్మ, దేవాలయం వీధి, కాకినాడ.

హిందూస్తాన్ పొగాకు

గ్రంథకర్త —కావూరి తిరుమలరావు, గుంటూరు

నల్ల, తెలుపు, యెరుపు, ఇసుకనేలలన యేనేలన, యేయెరువులతో, యేరకముల పొగాకు, యెట్లుదున్ని, పండించి, కోసి, బారనుల గట్టి యెండించి, తరగకులజేసి, విదేశములలో అమ్మి, యు 1-కి రు 500/-లకు పండించి, నారుమళ్లు మొదలు సర్వము రయితునకు, వ్యాపారస్తునకు, రయితు, ప్రభుత్వముల పరస్పర బాధ్యతలతో సహా తెలుపుచున్న తెలుపుగ్రంథము. క్యాలికో గిట్టి బొండు 400 పేజీలు పోస్టేజీగాక రు 5-0-0.

గ్రంథకర్తకు వ్రాయవలయును.

యం. అండ్ యస్. యం. రైల్వే కంపెని, లిమిటెడ్.

(ఇంగ్లాండులో ఇన్‌కార్పొరేటు కాబడినది)

ప్రకటన

1938-వ సం॥ అక్టోబరు 1-వ తేదినుండి అమలులో నున్న యం. యస్. యం. రైల్వే పైసలేటు లోనంగు 145 పేజి 50-వ నెంబరులో ప్రకటింపబడిన రామేశ్వరమునకు 15 దినములు గడువు గల చౌకరకము రిటరన్ టిక్కెట్లు 1938-వ సం॥ డిసెంబరు 1 వ తేదినుండి రద్దు చేయబడును

మెండరులు.

రాజమండ్రి మునిసిపాలిటి

కాస్ట్ ఐరన్, రాట్ ఐరన్ పైపులు, వాల్వులు, స్పెషల్సు మున్నగువాటిని వాటర్ వర్క్సుకు చెందిన హెడ్ వర్క్సు కాంపౌండు నుండి కావలసిన స్థలమునకు గొనిపోవుటకున్ను, పైపులను స్పెషల్సు వగైరాలు ఈ క్రింది వాటర్ పైపు లైనుల యొక్క స్టేషన్సునందు జాయింటు చేసి పేయుటకున్ను సీలువేసి టెండర్లు కోరబడుచున్నవి

(1) 24-వ వార్డు చెల్లబాయమ్మ వీధిన పైపు లైను యొక్క స్టేషన్స్,

(2) 1-వ వార్డు బుచ్చమ్మకు పైపు లైన్ యొక్క స్టేషన్స్,

(3) బోటోలింగాల రోడ్డునందును శేషాయి మెట్ట రోడ్డునందును పైపులైను యొక్క స్టేషన్స్,

(4) 23 వ వార్డునందు రెండు పంపులు కలిగిన పాంపెన్‌ను అమరుచు ఎక్కన్ను,

(5) 23 వ వార్డునందు ఒకపంపు కలిగిన రెండు పాంపెనులు, ఒక పైపు లైను జాయింటు తొలకొట్టుటకున్ను,

(6) దొడ్డివీధిలో ఒక పంపుకలిగిన ఫాంపెన్ ఒకదాని తీర్చుటకు చేయుచు ఎక్కన్ను,

టెండర్లు 1938-వ సం॥ నవంబరు 15-వ తేదినాటికి కమిషనరుగారికి చేరవలెను. టెండరు 1-కి 1 రూపాయి చెల్లించవలెను. ఒక్కొక్క పరికంట్రాక్టు టెండరులు కమిషనరుగారి దగ్గరుండి పొందగలరు

మునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి 20-10-38 } కమిషనరు. రాజమండ్రి మునిసిపాలిటీ

నేటిప్రత్తిధర

బొంబాయి, అక్టోబరు 27:—

బొంబాయి ప్రత్తి మార్కెట్టులో నేటి మధ్యాహ్నము 2.21 గంటకు ప్రత్తిధర లీక్రింది విధముగా నున్నవి:—

బ్రోచ్	ఏప్రిల్ మే (1939)	118-11-0
,,	జూలై-ఆగస్టు	125-0-0
ఉమ్రా	డిసెంబరు జనవరి	134-0-0
,,	మార్చి	139-12-0
బెంగాలు	డిసెంబరు జనవరి	116-12-0
,,	మార్చి	118-0-0

(అ. ప్రె. సౌ.)

కరాచిలో దూది, ధాన్యముల బ్రోకర్ల సమ్మె ముగియుట

కరాచి, అక్టోబరు 27:—

ఒక వారము క్రిందట ప్రారంభమైన కరాచి దూది, ధాన్యపు బ్రోకర్ల సమ్మె నేడు ముగిసెను. తగాదాపరిష్కారము మధ్యవర్తులకు వదలివేయబడెను. (అ. ప్రె.)

మద్రాసు పౌరులారా!

మీ అభీష్టము సిద్ధించినది

భారతదేశపు సినిమాతార

"శాంతా యాప్టే"ను

టాకీలలో జూచినప్పుడెల్ల ఒకతూరి ఆమెను కన్నులార చూచి, చెవులార విని ఆనందించవలె ననుకోరిక మీకు చిరకాలమునుండియు కలదుకదా!

ఈ ప్రముఖ ఆమెను

బ్రాడ్వే టాకీసునందు

(1938 అక్టోబరు 28 తేది శుక్రవారము సాయంత్రము గం 6-15 లకు, రాత్రి గం 9-30 లకు)

ప్రత్యక్షముగ కూడుదు

ఇదివరలో గవర్నరుగనున్న సర్ కే. వి. రెడ్డినాయుడుగారు,

సాయంత్రం 6-15 గంటల ప్రదర్శనమునకు

మరియు

శ్రీయుత సి. ఆర్. శ్రీనివాసన్‌గారు ("స్వదేశమిత్రన్" పత్రిక సంపాదకులు)

రాత్రి 9-30 గంటల ప్రదర్శనమునకు

అధ్యక్షత వహించుటకు దయతో సంగీకరించిరి.

పొచ్చుపబడిన టేబ్లువివరము:— రు 2-4-0, రు 1-2-0, 0-12-0, 0-9-0, 0-6-0. కాంప్లిమెంటరీ టిక్కెట్లు చెల్లనేరవు.

రు 2-4-0 టిక్కెట్లను రిజర్వుచేసుకొనుటకు థియేటరువద్ద ఉదయం 9 గంటలు మొదలు సా॥ 4 గంటలులోగా రిజర్వుచేసికొనవచ్చును.



యెక్కువ లాభములు

యెక్కువ ప్రయాణములు - యెక్కువ పాసెంజర్లు

యిది అంతయు తక్కువ పెట్టుబడి, తక్కువ ఖర్చుతోనం!

లాభము కొరకు నీవు ప్యాసెంజరు బస్సును నడుపుచున్నావు.

అయితే లాభము సర్వీసుమీదనే పూర్తిగ ఆధారపడియున్నది. బస్సు ప్రయాణముచేయు తడవలు, ప్రయాణముచేయు వేగము, బస్సు యొక్క గట్టితనము, బస్సు గొనిపోవు ప్యాసెంజర్ల సంఖ్య మీద సర్వీసు ఆధారపడియున్నది.

చెవర్‌లెట్ బస్సు వారముదినములు రాత్రింబగళ్లు యెడతెగక పని చేయును! వేగముగాను, నమ్మకముగాను ప్రయాణముచేయును. ఏరోడ్లమీద నైనను పూర్తిగ లగేజినీ గొనిపోగలదు.

"నేను యెక్కువసార్లు బస్సును త్రిప్పుచున్నాను, యెక్కువ ప్యాసెంజర్లను గొనిపోవుచున్నాను, యెక్కువ లాభము సంపాదించుచున్నాను. ప్రారంభమున 1935-వ సంవత్సరములో నాకు ఒక బస్సు కలదు. యిప్పుడు ఆరు బస్సులున్నవి" అని ఒక పల్లెటూరి బస్సుయజమాని చెప్పుచున్నాడు.

ప్యాసెంజరు సర్వీసు బస్సులలో కెల్ల చెవర్‌లెట్ గట్టిది. అదే పవరు కలిగిన బస్సులకంటె దానిని నడుపుటకు ఖర్చుకూడ తక్కువయగును. తక్కువ ఖర్చువలన లాభము కలుగును. చెవర్‌లెట్ నడుపుటకు ఖర్చుతక్కువ!

మోటరునకి ఉపయోగపడునట్లు పవరు కలిగిన 85 హెచ్. పి. 6 సిలిండర్ వాల్వు-యిన్-హెడ్ ఇంజను అమర్చబడినది. చెవర్‌లెట్ ఛేసిస్ మీద యేమాదిరి బాడీ అయినను కట్టవచ్చును. సర్వీసునకు అసమానమైనది సామాను అన్నిచోట్ల దొరకు సౌకర్యము కలదు. చెవర్‌లెట్ ఫస్టు.

CHEVROLET

ఇండియాలో హిందూదేశపు పనివాండ్రు జనరల్ మోటార్సు ఇండియా లిమిటెడ్ వారికొరకు తయారుచేయుచున్నారు.

చెవర్‌లెట్ ఫస్టు

సింప్సన్ అండ్ కో లిమిటెడ్, మద్రాసు, ఉదకమండలం, తిరుచునాపల్లి.
ట్రేస్సు మోటార్సు (సౌత్ ఇండియా) లిమిటెడ్, కోయంబత్తూరు,
బ్రాంచీలు - కాలికట్, ట్రివేంద్రం.
టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ లిమిటెడ్., 21 సడ్స్ స్ట్రీట్ వీధి, మధుర
బ్రాంచీలు — కారైకుడి, తిన్నెవేలి, పుదుకోట్టై.

చిన్నపరిశ్రమల అభివృద్ధి

ఇండియన్ ఇండస్ట్రీస్ అసోసియేషనువారి విచారణ

బొంబాయి, అక్టోబరు 26:—

చిన్న పరిశ్రమల యిబ్బందులు కనుగొని, వాని యభివృద్ధికై తగిన చర్య గైకొనుఉద్దేశ్యముతో కేపటౌనుండియు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీసు కార్యవర్గమువారు బొంబాయి పరిసర ప్రదేశములందలి ఫ్యాక్టరీలకు స్వయముగా వెళ్లిచూతురు.

ఈ ఫ్యాక్టరీలు అల్లికపనులను, రసాయనకవస్తువులను, విద్యుచ్ఛక్తి సరఫరాతపనికివచ్చు వస్తువులను, ఉక్కు, అలమినియము సామానులను చేయునవిగా నున్నవి. నగరములో నిట్టివి 100 కలవు. వానిలో 1,10,000 మంది పనివారుకలరు. సంఘసభ్యులు కనుగొను ముఖ్యవిషయము లేమనగా (1) భారతదేశములోని వస్తువులను కొనుస్థలము లేవి? (2) ఇట్టి వస్తువుల విలువయెంత? భారతదేశములో నుత్పత్తియగు వస్తువులవిలువ యెంత? (3) విదేశములనుండియు జపాను నుండియు దిగుమతియగు వస్తువులలోనిది యెంత భాగము (4) జపానునుండి వచ్చు వస్తువుల ఖరీదెంత? మన దేశములలో తయారగు వస్తువుల ఖరీదెంత?

ఈ విషయములను గూర్చి సంపూర్ణముగా వివరములు తెలిసికొనిన మీదట భారత ప్రభుత్వమువారికి వ్రాసి వీనికి తగిన రక్షణ మిప్పించుటకు అసోసియేషనువారు ప్రయత్నింతురు. ఇండస్ట్రియల్ ప్లానింగుకమిటీలో తమకు ప్రాతినిధ్య మొసగవలెనని సంఘమువారు అ. భా. కా. సంఘమువారికి వ్రాసిరి.

జకోస్లావేకియాలో పరిశ్రమలు బాగుగా వృద్ధినొందుటవలన నచ్చట యవలంబింపబడుచున్న పద్ధతులు తెలుపవలెనని అసోసియేషనువారు జకోస్లావేకియా కన్సులరును కోరగా యిటీవల జరిగిన రాజకీయ పరివర్తనలవలన నట్లుచేయుటకు వీలుకాకపోయినను పునర్నింపబడిన జకోస్లావేకియాయందలి పద్ధతులను తెలుపవలసినదని తాను లేనదేశ ప్రభుత్వమువారికి వ్రాసెదనని ఆయన చెప్పెను.

పంజాబురాష్ట్రమున పరిశ్రమలు

అభివృద్ధికై ప్రభుత్వ ప్రయత్నములు

సర్ చోతురామ్‌గారి ఉపన్యాసము

లాహోరు, అక్టోబరు 2:—

ఇండస్ట్రియల్ సర్వెంటై (పరిశ్రమలఅభివృద్ధికై యేర్పరుపబడినవారి సలహాసంఘము) యేర్పరుపబడినవారి సలహాసంఘము సర్ చోతురామ్‌గారి అధ్యక్షతను సమావేశమై గం. 1-15నిమిషములు జరిగెను.

ఉపక్రమణికలను, కార్యపద్ధతులను తెలుపుటకు సభవారు ఒక ఉపసంఘము నేర్పరిచిరి. (అ. ప్రె.)

సర్ చోతురామ్‌గారి ఉపన్యాసము

లాహోరు, అక్టోబరు 26:—

దేశమునకు బాగా లాభమువచ్చు పరిశ్రమలను, ముఖ్యపరిశ్రమలను అభివృద్ధిచేయుట విషయమై ప్రభుత్వమువారు జాగ్రత్తగా విచారించినారు. రాష్ట్రమునందు ప్రస్తుతముకల స్థితిగతులను విచారించినమీదట పారిశ్రామికాభివృద్ధికి తగినకార్యక్రమమును యేర్పరుపదగునని మేము నిర్ణయించినాము అని ఇండస్ట్రియల్ సర్వెంటారి సలహాసంఘములో నుపన్యసించుచు పంజాబు ప్రభుత్వము వారి జేవలేప్ మంత్రి చౌదరీ సర్ చోతురామ్‌గారు చెప్పిరి.

ప్రతిజిల్లాలోను యెట్టి పరిశ్రమలు కలవో, ఏ పరిశ్రమకు అభివృద్ధియగు నవకాశ మెంతకలదో పరీక్షించుటకు ప్రభుత్వమువారొక స్కీమును మంజూరు చేసియున్నారు. ఇందుకుకావలసిన సిబ్బంది మంజూరుచేయబడినది. ఇదిగాక పరిశ్రమలశాఖ నూపరిం డెండు పదవి యొకటి యేర్పరుపబడినది. ఈవిచారణ పూర్తియగుటకు మూడు సంవత్సరములపట్టును. ఈ పరీక్షలో సలహాసంఘసభ్యుల అభిప్రాయమునకు ప్రాముఖ్య మొసగబడును. ఈ సలహాసంఘములో చాలా గొప్పవారు కలరు అని ఆయన చెప్పెను.

పంజాబులో పరిశ్రమలను వృద్ధిచేయుటకు ప్రభుత్వమువారు ధనసహాయము, శాస్త్రజ్ఞుల సలహా నొసంగదలచియున్నారు. మహాదరాలో పరిశోధకసంఘ మిదివరకే యేర్పరుపబడి యుండెను. ఈ సంఘమువారి సలహామూలకముగా చిన్న పరిశ్రమలు కొన్ని యేర్పరుపబడియున్నవి గృహపరిశ్రమలను వృద్ధిచేయుటకును, గృహములలో తయారగు వస్తువులను అమ్మించుటకును యేర్పాటులు జరిగినవి.

ప్రత్తివిత్తనములు దంచుటకును, సైకిళ్లను చేయుటకును, మృణ్మయపాత్రలు చేయుటకును, కలనులు, పెన్సిళ్లు యిత్యాది చేయుటకును. ఉన్నిప్రత్తితో దుస్తులుచేయు ఫ్యాక్టరీల నేర్పరుచుటకు ప్రభుత్వమువారు విచారించుచుండిరని ఆయన చెప్పెను. (అ. ప్రె.)

వ్యాయామక్రీడలకు కావలసిన సరకులు

లాహోరు, అక్టోబరు 26:—

టెన్నీసు, హాకీ, బాట్‌మింటను మున్నగు క్రీడలకు కావలసిన సరకులు పంజాబునందలి సైల్‌కోటులో నుత్పత్తి చేయబడుచున్నవి. భారతదేశమందుమాత్రమేగాక విదేశములకుగూడ ఈ వస్తువులు ఎగుమతి చేయబడుచున్నవి. ఈపరిశ్రమకు కావలసిన కొయ్య కాశ్మీరునుండి రావలసియున్నది. ఈకొయ్యను సైల్‌కోట రాకుండ కాశ్మీరుప్రభుత్వమువారు నిషేధించినందువలన సైల్‌కోటలో క్రీడలపరిశ్రమ నష్టపడుచున్నది. ఈనిషేధము తొలగింపవలసినదని పంజాబు ప్రభుత్వమువారు కాశ్మీరుదర్బారుతో రాయబారములు జరుపుచున్నట్లు తెలుపుచున్నది. రాయబారములు ఫలవంతము కానిచో కేంద్రప్రభుత్వమువారు జోక్యము కలిగించుకొనవలెనని ప్రభుత్వమువారు కోరుదురు. ప్రతీకారచర్యగూడ గయికొనబడవచ్చును. (అ. ప్రె.)

మాగంటి అన్నపూర్ణాదేవి వర్ధంతి

మద్రాసులో యీనెల 28వ తేదీ శుక్రవారం సాయంకాలం 5½ ఘంటలకు

శ్రీ॥ శ్రీ॥ మాగంటి అన్నపూర్ణాదేవి వర్ధంతి ఉత్సవము, యీనెల 28వ తేదీ శుక్రవారం సాయంకాలం 5½ ఘంటలకు, గిడ్డంగివీధిలోని ఆంధ్ర మహాసభా మందిరంలో జరుగును. శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, రుక్మిణీలక్ష్మీపతి, బి. ఎస్. మూర్తి, దర్శి సుభద్రమ్మ, న్యాపతి నారాయణమూర్తి ప్రభృతులు ఉపన్యసించెదరు.

వాతావరణస్థితి

పూనా, అక్టోబరు 27:—

పెనిన్సులా అగ్నేయమునఎక్కువగను, దక్షిణ మదరాసు ఉత్తరమద్రాసు కోస్తాలందు స్థానికముగను వర్షించెను. కాకినాడ 1-6. నాగపట్నం 1-5 అం॥ వానకురిసెను. ఆకాశము మబ్బుపేసియున్నది. అక్టో 28వ తేది సాయంకాలమువరకు చెన్నరాజధాని దక్షిణజిల్లాలందు ఎక్కువగనువర్షించును సూచనకలదు. అ. ప్రె.

ఆంధ్రదేశవార్తలు

చీరాల

వెంకట్రామన్ క్లబ్

పునరుద్ధరణ యత్నములు

(స్వకీయవిలేఖరి)

చీరాల, అక్టోబరు 2 —

ఈ పురిలో నిద్రావస్థలోనున్న వెంకట్రామన్ టెన్నిస్ క్లబ్‌ను తిరిగి క్రమమార్గములో సాగించుటకు వలయు ప్రయత్నములను అన్వేషించుటకు నిన్న సాయంకాలము మా పురి డెప్యూటీ తహశీల్‌దారు పి. బ్రహ్మణయ్య నాయుడు ఓ. ఎ. గారు పురపథను క్లబ్ ఆవరణములో జరిపిరి సభ శ్రీయుత రావుబహద్దూర్ రావుల సుబ్బారావు పంతులుగారి అధ్యక్షతను జరుపబడెను

క్లబ్ తిరిగి పక్రమపద్ధతుల మీద సాగింటకు తీర్మానించిరి. చట్టూ తీగతో ప్రాకారము కట్టుటకును, సాధన సామగ్రిని చేకూర్చుట చేట్లుచేమ వేయుటకును క్లబ్ ఆవరణలోనున్న ఆక్రమణలు వెంటనే తొలగింపతీర్మానించిరి. వెంటనే ఒక చందా ప్రారంభించిరి. అచ్చటకు వచ్చిన తమకు తోచినది చందా వేసిరి.

తిరుత్తని

గంజాయి కేసు -

(స్వకీయవిలేఖరి)

తిరుత్తని, అక్టోబరు 2

ఈనెల 12 వ తేదీ నాడీయూరి యందు జరిగిన కృత్తికామహోత్సవమును పురస్కరించుకొని పండ్లవర్తకమునకై మదరాసునుండి వచ్చి ముత్యాలుచెట్టి అనువతడు అర్థరాత్రులు గంజాయి అక్రమముగా నుంచికొని యుండినందు ప్రొహిబిషన్ స్పెషల్ పోలీసువారిచే పట్టుచార్జిపెట్టబడినందున స్థానిక సబ్‌మజిస్ట్రేటు వారగు శ్రీ టి. వి. సత్యనారాయణరావు నాయుడు బి. ఏ. గారు మొన్నను నేరమును విచారించి 20/ రూపాయల బరిమానా విధించిరి.

కోలమానము

వైశాఖవైశాఖమాసములవలె ఎండ కాయుచున్నది. చిత్తకార్తె పోవుచుండియు వర్షాగమన పడుటలేదు. తాలూకా ముత్తునకు పులయందును, కోలువలయందును నందుననువరిత్తైట్లుఎండిపోవుచు యింకను కొంతమట్టుకు వరిపూ ప్పులు తైకులల్లాడి పోవుచున్నారు.

దివిసీమవార్తలు

కాంగ్రెసు ప్రచారము

(స్వకీయ విలేఖరి)

అవనిగడ్డ, అక్టోబరు 25

ఆంధ్రరాష్ట్రీయ సంఘ కార్యదర్శి శ్రీ పాటి బ్రహ్మయ్యగారు దివిసీమలో కాంగ్రెసు సభ్యులను చేర్పించుటకు 24 వ తేదిన రాత్రము 8 గంటలకు వచ్చిరి. ఇచ్చటకు లోకాల కాంగ్రెసుసంఘ అధ్యక్షులు శ్రీ పాటి వెంకట సుబ్బయ్యగారితో సంధ్యా సాయంకాలమునకు ప్రయాణమై వెళ్లిరి తరము శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య అవనిగడ్డ స్పెషల్ ఆఫీసరుగా నైన శ్రీ వాగేశ్వరరావు గారిపైన తేబడిన అక్రమణలు తొలగించుట మొదలుపెట్టిరి.

ఇరిగేషను కాన్ఫరెన్సు

దివి ప్రజాసేవకసంఘపు అధ్యక్షులైన బి. రత్నంగారు 27-10-38 తేదిన జరుగు లోకాల యిరిగేషన్ కాన్ఫరెన్సుకు తమ్మలు జరుపుచు మూలమూలల అక్రమణలను యక్జిక్యూటివ్ ఇంజనీరు పరిశీలించెదరు.

విజయనగరం

శ్రీకాకుళజిల్లా కో ఆపరేటివు రిజిస్ట్రార్

(స్వకీయవిలేఖరి)

మకాం విజయనగరం, అక్టోబరు 9.—

విశాఖపట్నం జిల్లా కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారుగానైన శ్రీ కె. మాధవకృష్ణ నాయుడు, బి. ఎ. బి. యల్ గారికి కడపజిల్లాకి అయినది. ఆయన స్థానే శ్రీ మండా శివరావుగారు యీ జిల్లాకువచ్చి యీరోజు యమున చార్జి తీసుకొనిరి. ఈరోజు గంజాం కో ఆపరేటివు సెంట్రలు బ్యాంకారు మూసి విజయనగరము దయచేసిరి. బ్యాంకు ప్రెసిడెంటైన శ్రీ పీసపాటి [illegible] గారు, బి. ఎ. బి. యల్., [illegible] సూరంపల్లి [illegible] గారి విజ్ఞప్తి బ్యాంకు ఫలవనువర్తన బ్యాంకు చిట్టా నిలవ రిజిస్ట్రీడువారు [illegible]

నరసరావుపేట

జిల్లా బోర్డు అభ్యర్థులు

(స్వకీయవిలేఖరి)

నరసరావుపేట, అక్టోబరు 20:—

నర్సారావుపేట తాలూకాలో రాబోవు నింటవారిజిల్లాబోర్డు ఎలెక్షనులలో దాఖలయిన నామినేషన్లు యీక్రింద వివరింపబడినవి. యీ తాలూకాలోని అయిదుస్థానములకు రెండుస్థానములు కాంగ్రెసుకు పోటీలేకుండ జయము కల్గినది.

నర్సారావు శ్రీ దాసరి శ్రీరామ (కాం)పోటీలేదు
పేట నాగేశ్వరరావుచౌదరి.
చిలకలూరు శ్రీ ఆర్. వి. (కాం)
పేట జానకిరామారావు
శ్రీ ఎన్. వెంకట్రా
మయ్యచౌదరి.
నాదెండ్ల శ్రీగాదెచినవెంకయ్య
,, నెల్లూరి శేషయ్య (కాం)
మారుటూరు శ్రీ రావూరి రంగయ్య
చౌదరి. (కాం)పోటీలేదు
కొమ్మాలపాడు శ్రీ ఎం. అంతయ్య
,, టి. చిన్నపరెడ్డి
,, కాసు వెంకటరెడ్డి (కాం)
ముత్తినపల్లి

వినుకొండ

విలేజ్ విజిలెన్స్ కమిటీ సమావేశం

(స్వకీయవిలేఖరి)

వినుకొండ, అక్టోబరు 20:—

ది 16-10-38 తేదీని సాయంత్రం 4 గంటలకు సరజాల పోలీసు స్టేషన్‌వద్ద పల్నాడు తాలూకాకు సంబంధించిన విలేజ్ విజిలెన్స్ కమిటీమెంబర్లు శ్రీయుత ఎ. సుబ్బరాయలుగారి యధ్యక్షతక్రింద సుమారు 200 మంది సమావేశమైరి. శ్రీయుత శ్రీనివాసరావు పంతులుగారు, (సరజాల సబ్‌మేజిస్ట్రేటుగారు) లోకల్ బోరు మెంబరు శ్రీచంద్రశేఖర శాస్త్రిగారు, సదరు కమిటీ మెంబర్ల యొక్క బాధ్యతను గురించి విపులముగ నుపన్యసించిరి. సుమారు రు 60-ల కొఖ్కమున్ను, కొన్ని యోగ్యతా పత్రములున్ను చాలమంది మెంబర్లకు బహుమానములుగా నివ్వబడెను.

దొంగతనము - అరెస్టులు

10-38 రాత్రి 10 గంటలకు వినుకొండ వాస్తవ్యులగు మోదుమోరళ లక్ష్మీదేవియను నామె నిద్రించుచుండగా సోమిశెట్టి హనుమంతరావు, బండా బుడ్డులు అనువార లుభయులున్ను సదరు లక్ష్మీదేవి తాలూకు బంగారపు బట్టిడె (రు 30 ల కిమ్మతుగలది) మెడలోనుంచి బ్రతెంపుకొని దోసపాటి [illegible]మ్మ, యీమెతల్లి సరమ్మ యనువారు [illegible]థులను గుర్తించిరి. ఈ తేదీని వినుకొండ సబుయిన్‌స్పెక్టరుగారు శ్రీయుత [illegible] ఏ. హఫీజ్‌గారు సదరు నేరస్థుల నరెస్టుచేసి కేసు విచారించుచున్నారు.

కాళహస్తి

కలియుగార్జునుని ప్రదర్శనము

(స్వకీయవిలేఖరి)

కాళహస్తి, అక్టోబరు 20:—

నిన్నరాత్రి 9 గంటలకు శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి ఆలయములో ట్రస్టీ మ.రా.రా. శ్రీ పాణకా పట్టాభిరామరెడ్డిగారి యాజమాన్యమున కలియుగార్జున జి. వి. అప్పారావుగారి ధనుర్విద్యాప్రదర్శనము జరిగినది.

మద్రాసు ఆంధ్ర మహాసభవారియెదుట తన అస్త్రవిద్యానిపుణతను గనుబరచి గొప్పమన్నన [illegible]న అప్పారావుగారు ఈయూరిలో ఒక ప్రదర్శనము యేర్పాటుచేయదలచి యిచ్చటికి విచ్చేసిరి.

ప్రదర్శనములలో తెల్ల, శబ్దభేదివిద్య, రెండు కండ్లపై రెండురూప్యములనుంచి కంటికి అపాయములేక రూప్యముల నెనరగొట్టుట, ఒకేదిశా నాలుగుబాణముల సంధించి వేయుట చాల గొని యాడదగిన పనులు. ప్రదర్శనానంతరము అధ్యక్షులు వారిని కొనియాడి వారిని పుష్పమాలాలంకృతుల గావించి వారికి పట్టుదుప్పటా నొకదానిని యిచ్చి బహూకరించిరి.

అప్పారావుగారు యిచ్చటనుండి నెల్లూరునకు పోయి అచ్చట నొక ప్రదర్శనము గావించి అచటనుండి మద్రాసు వచ్చునట్లు చెప్పిరి.

జిల్లాబోర్డు ఎన్నిక తగాదా - రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షునకు అర్జీ

జిల్లాబోర్డు ఎన్నికలకు నియమిత కాంగ్రెసు అభ్యర్థి నామినేషన్ నిరాకరింపబడిన మీదట క్రొత్తగా నియమింపబడిన కాంగ్రెసు అభ్యర్థి మ. రా. రా. శ్రీ పి. వి. రామచంద్రరావుగారి నిరూపకము విషయములో కొంత అక్రమము జిల్లా బిలిక్ బోర్డువారు చేసిరనియు అది ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షునకు తెలియదనియు, దానిని వారు విచారించవలసిన దనియు, యీదినము యిక్కడనుండి కొంతమంది కాంగ్రెసు సభ్యులు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ అధ్యక్షులు డాక్టరు పట్టాభిసీతారామయ్యగారికి టెలిగ్రాములు చేసి ఒక అర్జీని పంపిరి.

నూజివీడు

మత ప్రచారము

(స్వకీయవిలేఖరి)

నూజివీడు, అక్టోబరు 24:—

నూజివీడు గిఫర్డు మిషన్ హాస్పిటలు ప్రధాన చికిత్సకులగు డా॥ సిమ్మన్సుదొరవారును, పోస్టరు హెచ్. ఎ. హానన్సుదొరవారును, బి. యస్. హోసెస్‌గారును గోపవరము గ్రామములో నొక బహిరంగసభ జరిపి. క్రైస్తవమత ప్రబోధము చేసిరి.

లైసెన్సులేని బాణాసంచా అమ్మకము

నూజివీడులో ఒక వర్తకుడు లైసెన్సులేకుండా రహస్యముగా బాణసంచా అమ్ముచుండగా నూజివీడు పోలీసుసబుయిన్‌స్పెక్టరు శ్రీ ఆంజనేయులు నాయుడుగారున్ను, హెడ్ కానిస్టేబులు ఆచోకీతీసి సదరు వర్తకుని పట్టుకొని అతనిదగ్గరనున్న బాణాసంచా సామానులు స్వాధీనము చేసికొనిరి.

బళ్లారి

యువకుని ఆత్మహత్య

(స్వకీయవిలేఖరి)

బళ్ళారి, అక్టోబరు 25:—

కాళమ్మగుడి వీధిలో నివసించెడి ముల్లా మోద్దీన్ బేగు అను 38 సంవత్సరముల మహమ్మదీయుడు నిన్న ఉదయము ఉయ్యాలకుకట్టెడి ఇనుపగొలుసుతో ఉరిపోసుకొని మరణించియుండగ వారిగృహములో కనుగొనబడెను.

సమాచారము చేరినవెంటనే పోలీసువారువచ్చి పంచాయతీపలికిరి. బేగు కడుపునొప్పిచేత గతేడాదివత్సరమునుండి బాధపడుచుండె ననియు ముందు రాత్రి కడసారి తనభార్యచేత చూడబడెననియు భార్యా పిల్లలు మిద్దెమీద పరుండిరనియు కడుపునొప్పిబాధ కోర్వలేక ఇనుపగొలుసుతో మెడకురిపోసుకొని మరణించెననియు, పంచాయతీ సమయమున బయల్పడెను.

గ్రామములో నీటిమరణము

మోక్రగ్రామ సమీపమున పకీరప్ప అనువాని కొడుకు గంగ అను 7 సంవత్సరముల బాలుడు, చేనుకి కాపలాకాని ఇంటికివచ్చుచు, మార్గమధ్యమున నొక నీటిమడుగులో స్నానము చేయుటకుదిగి కాలుజారి మరణించెను. శవమును నీటినుండి బయటకుతీసి పోలీసువారు దర్యాప్తుకావించిరి. ప్రమాదముచే సంభవించిన నీటిమరణమని అభిప్రాయపడిరి.

నూతన కలెక్టరు

ఈజిల్లాకు నూతనముగా నియమింపబడిన కలెక్టరయిన డబ్లియు. స్కాటుబ్రౌను ఐ. సి. ఎస్. గారు గతశనివారము ఇచటికి వచ్చినపుడు రైలు స్టేషనులో పాతకలెక్టరయిన ప్రిచ్చర్డు దొరగారు స్వాగతమొసంగిరి. క్రొత్తకలెక్టరుగారు అదినమే ప్రిచ్చర్డుగారినుండి చార్జీ గయికొనిరి. ప్రిచ్చర్డుగారు అనంతపురం జిల్లాకలెక్టరుగా నియమింపబడిరి. కతిపయదినములలో వీరు యీజిల్లాకు కావించినసేవ కొనియాడబడుచున్నది.

వినుకొండ

కాలమానము

(స్వకీయవిలేఖరి)

వినుకొండ, అక్టోబరు 24:—

ఈపురమున పదునైదుదినములనుండి గ్రీష్మ ఋతువు [జ్యేష్ఠాషాఢమాసములు] నందు కాయు ఎండలవలె అధికముగా ఎండలుకాయుచున్నవి. అక్టోబరు 1 తేదీలగాయికు నేటివరకు వర్షమన్నమాట లేదు. పగలు జేవగితాపము, రాత్రులందు దోమలవలననూ, ఉక్కపలననూ కలుగు బాధ వ్రాయ వలవికాదు.

దీపావళి వేడుకలు

ఈపురమున దీపావళిదినమున 'నరకాసురుని' విగ్రహమొకటిగడ్డితో తయారుచేసి, యావిగ్రహమునందు పలువిధముల బాణసంచాయమర్చి నిప్పంటింతురు. పిమ్మట నావిగ్రహము కాలునప్పుడు పెక్కురంగులతోనుండి కడుపునిండుదముగనుండును.

గంజాయికేసు- ముద్దాయి నిర్దోషియని తీర్పు

వినుకొండతాలూకాకొండ్రపుట్లవాస్తవ్యుడు మారం హనుమయ్య అనేవాని యింటిని సదరు గ్రామ ఎక్సయిజు సర్కిల్ యిన్‌స్పెక్టరుగారు సోదాచేయగా హనుమయ్యతాలూకు దొడ్డిలో రెండు గంజాయిమొక్కలుగల కుంపటియొకటి దొరకెను. దానిని వెంటనే స్వాధీనము చేసుకొని సదరుముద్దాయి హనుమయ్యపైన ఆబ్‌కారియాక్టు శెక్షన్ 61-ఇ క్రింద కేసుపెట్టగా సదరుకేసును శ్రీ వినుకొండ శరస్‌దారు మేజస్ట్రేటువారు విచారించి, సదరుశెక్షన్ యీకేసులో రుజువుకాబడిన సంగతులకు వర్తించదనిన్నీ, వ్యవసాయదారుడుమాత్రమే సదరుశెక్షన్ క్రింద నేరస్థుడనిన్నీ, ముద్దాయి వ్యవసాయముచేసినట్టుగా సాక్ష్యము లేదనిన్నీ, సదరుకుంపటిలోని మొక్కలు గంజాయిమొక్కలనిచెప్పుటకుహామీలులేకుండా ఎండిపోయియున్నందునూ, ముద్దాయి నిర్దోషియని తీర్పుచెప్పిరి. ముద్దాయితరపున శ్రీ చింతల చెర్వు వెంకటనరసింహారావుపంతులుగారు వాదించెను.

నందిగామ

తాలూకా కాంగ్రెసు సంఘము ఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

నందిగామ, అక్టోబరు 25:—

ది 23-10-1938 తేదీన నందిగామ తాలూకా కాంగ్రెసు సంఘము ఎన్నికలు జరుపబడినవి. శ్రీ పిడికిటి రామకోటయ్య చౌదరిగారు ఎలక్షన్ ఆఫీసరుగా బెజవాడనుంచి పశ్చిమకృష్ణా జిల్లా కాంగ్రెసు కమిటీవారిచే పంపబడిరి. ఎలక్షనులు రెండుగంటలకు ప్రారంభించుటకు బదులు మూడున్నరగంటలకు ప్రారంభింపబడినవి. రాత్రి పదకొండు గంటలవరకు ఎలక్షనులు జరుపబడినవి.

శ్రీ వాసిరెడ్డి విశ్వనాథరావుగారు అధ్యక్షులుగా నెన్నుకొనబడిరి.

శ్రీ అనుముల రామగోవింద శర్మగారు ప్రధాన కార్యదర్శిగను శ్రీ సాధు రామకృష్ణయ్యగారు శ్రీ చావ కొండయ్యగారు సహాయ కార్యదర్శులుగానూ మరి పదకొండుగురు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగాను నెన్నుకొనబడిరి.

అగ్నిప్రమాదము

నందిగామతాలూకా అడవి రావులపాడు గ్రామములో శ్రీ తుర్లపాటి వేంకటేశ్వరరావుగారు బారిస్టరు (బెజవాడ) గారి గృహము దీపావళిరోజున నిప్పంటుకొనెను. షుమారు అయిదువందల రూపాయిల కిమ్మతుచేసే కలపవగైరాలు దహనమయినవి.

కొవ్వూరు

జిల్లాబోర్డు ఎన్నికల ప్రచారము

(స్వకీయవిలేఖరి)

కొవ్వూరు, అక్టోబరు 22:—

పశ్చిమగోదావరి జిల్లాబోర్డునకు కాంగ్రెసు అభ్యర్థులుగ నిలబడిన శ్రీ పెండ్యాల రామచంద్ర వెంకటకృష్ణారావు జమీందారు, సి. యస్. జాన్ (క్రైస్తవస్థానము) గార్ల పక్షమున నీపిర్కాలో ప్రచారము చురుకుగ జరుగుచున్నది. కొవ్వూరులో ప్రచారకుల శిబిరము స్థాపింపబడినది, ప్రతిదినమును సుమారు 80 మంది యువకులును, పొలురున్నుకార్లపైన పల్లెలకు పోయి ఊరేగింపులు, పాటలు మున్నగు సాధనములచే ప్రబోధము కావించుచున్నారు. నిన్నను దొమ్మేరులో పెద్దబహిరంగసభ జరిగెను. అభ్యర్థు లిద్దరును, కొవ్వూరు న్యాయవాదులు కొందరును చుట్టుప్రక్కలగ్రామములవారునుగూడ సభకు వచ్చియుండిరి. శ్రీయుతులు తాడిమేటి కుటుంబశాస్త్రిగారు, బొడ్డుపల్లి లక్ష్మీనరసింహముగారు, తణ్ణిప్రగడ వెంకటచలపతిరావు, బి. ఏ., బి. ఎల్. గారు ఉపన్యసించిరి.

గాయత్రీమహాపూజ

ఇచ్చటకు మూడుమైళ్లలోనున్న వాడపల్లి గ్రామములో 27 దినములనుండి బ్రహ్మాండముగ జరుగుచుండిన శ్రీ శరన్నవరాత్ర గాయత్రి అక్షర లక్ష మహాపూజ నిన్నటితో సమాప్తమయ్యెను. ఈమహాపూజ సర్వజనులకు దురితక్షయపూర్వకముగ నాయురారోగ్యాభివృద్ధి కలుగుటకును, ప్రస్తుతము లోకమునకు గల్గిన యార్థిక దుస్థితిని నివారించుటకును శ్రీగంటూరు రామయోగిశర్మగారిచేత ప్రారంభింపబడి జయప్రదముగ కొనసాగింపబడెను. ప్రతిదినము లక్షకుంకుమార్చన చొప్పున అక్షరలక్షకుంకుమపూజ జరిపింపబడెను.

ఆయుర్వేదాభివృద్ధిని గూర్చి యుపన్యాసము

నిన్నను కాకినాడవాసులైన శ్రీ పాలూరి సుబ్బారావుగారు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ భవనములో "ఆయుర్వేదాభివృద్ధికి మార్గములు" అను విషయముపై నుపన్యసించిరి. ఆయుర్వేద వైద్యులందరు సంస్కృతము నేర్చుకొని, మూలగ్రంథములను పఠించుట, ఏయే ఓషధుల నేయే నక్షత్రములలో, తిథులలో, వారములలో తీయవలెననిచెప్పబడినదో యప్పుడే తీయుటయు, ఓషధులను పాతుటలోను, తీయుటలోను, నూరుటలోను నుపయోగింప వలసినవిగ నాయుర్వేద గ్రంథములలో తెల్పబడిన మంత్రముల నా విధముగ పఠించుటయు, శాస్త్రములలో తెలుపబడిన యోషధులు నేడు మనము తలచు నున్నవనుకో కాదో పండికులు పరిశోధనలను చేసి నిర్ణయించుటయు, వైద్యులందరు గట్టు విడిచి తమకు తమకు తెలిసిన యోగములను చికిత్సా పద్ధతులను అందరకు నెల్లడించుటయు, నాయుర్వేద మభివృద్ధి నొందుటకు ముఖ్యమార్గము లని వారు తెలిపిరి.

ఉద్యోగవిరమణము

ఈ యూరిలో పోలీసు డివిజను - ఇన్‌స్పెక్టరుగా నున్న శ్రీ పెమ్మరాజు రామకృష్ణారావుగారు నిన్నను రిటైరయిరి. వారి గౌరవార్థము గ్రామములోని పెద్దలు, ఉద్యోగులు నిన్న అల్పాహారపు విందు చేసిరి. రామకృష్ణారావుగారు ఇక మీదట తణుకులో తాము నూతనముగా నిర్మించుకొనిన గృహములో నుందురు.

పరశురామప్రీతి

నిన్న సాయంకాలము 6.30 గంటలకు చాగల్లు రైల్వే స్టేషనువద్ద నున్న మాలపల్లి అంటుకొనెను. రెండు పెంపటిండ్లు 7 పూరిండ్లు తప్ప మిగిలిన యిండ్లన్నియు కాలిపోయినవి. బాణసంచాయే దీనికి కారణమని తెలంపబడుచున్నది.

భారత అసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థులు

అలహాబాదు, అక్టోబరు 26:—

భారత అసెంబ్లీలో బాబు భగవాన్దాసుగారి స్థానానికి డాక్టరు ఆర్. ఎస్. బాసులాలు బహుమారుశాస్త్రి, రాగేశ్యాం, ఇయూగకు ఆరుగార్లు యీవాళ నామినేషను పేపర్లను దాఖలు చేశారు. ఇవన్నీ సరిగావున్నాయని అధికారి అంగీకరించాడు. (అ. ప్రె.)

క్షయవ్యాధిని గురించి యుపన్యాసము

కొవ్వూరు, అక్టోబరు 24:—

నిన్న సాయంకాలము ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ భవనములో డాక్టరు బెజవాడ వెంకటస్వామి నాయుడుగారును, శ్రీమతి సరోజినీదేవి చౌదరాణిగారును క్షయవ్యాధిని గూర్చి యుపన్యసించిరి. సభకు డాక్టరు మండలీక లక్ష్మీనారాయణ ఎల్. ఎం. పి. గారధ్యక్షత వహించిరి.

క్షయవ్యాధికి కారణములు ముఖ్యముగ నవనాగరికతలోనే యున్నవనియు, నారోగ్యనియమములను పాటించుచో మనజేశములో క్షయకు స్థానము లేదనియు, సూర్యరశ్మియే చాలపరకీ రోగమును దూరస్థము చేయుననియు వెంకటస్వామినాయుడుగారు చెప్పిరి. క్షయను నివారించుటకు పెద్దపెద్ద పాశ్చాత్యమందులకు పోసక్కర లేదనియు, అడ్డసరపాకులు తేమలపాకులలో కలపి సేవించుచో క్షయరాదనియు, ఉరిసికపచ్చడి దగ్గును పోగొట్టుననియు వారు చెప్పిరి.

కొంతకాలము క్షయతో బాధపడి హిమాలయ ప్రాంతములకుపోయి, యచట నొక మహాపురుషుని చేత రోగవిముక్తురాలై, యాయనచేతనే క్షయవ్యాధికి దివ్యౌషధముల నుష్ఠానింపబడి ప్రస్తుతము రాజమహేంద్రవరములో వైద్యవృత్తి చేయుచున్న శ్రీమతి సరోజినీదేవి చౌదరాణిగారు ఆజీర్ణము, మలబద్ధము క్షయకు ముఖ్యహేతువులనియు బ్రహ్మచర్యము, నియమయుతగార్హస్థ్యము పాటించుచో నీవ్యాధి సాధారణమగదనియు చెప్పిరి.

అగ్రకులు క్షయ సాధారణముగ 35 ఏండ్లపైవారిని బాధింపదనియు, 15 నుండి 35 లోపునదే యిది హెచ్చుగ బాధించి మృత్యుహేతువగునియు, జనులలో నూటికి 95 మందికి క్షయక్రిములుండుననియు, సత్తువ తక్కువగనున్నవారికి వ్యాధి తొలుచునని యు, కావున దగ్గుతను కొహాదు కొనవలెననియు, బొల్యకులలో ఆవులనుండి తీసుకొనబడిన పాలద్వారా యీక్రిములు లోపలికి పోవుననియు, యీవనకులలో మానసికక్షోభవలన క్షయవచ్చుట తరచుగ గన్పట్టుచున్నదనియు చెప్పిరి. సంగ్రహము తెంతసులభముగ సంక్షిప్తముచో తెల్పుటకై డాక్టరుగారిట్లు తెల్పిరి "క్షయరోగి వెడివిన స్యూప్ పేపరు దుకాణదారుని యొద్దకు వెళ్లుచు దుకాణదారు ఆ కాకితములో పంచదారకట్టి మనకిచ్చును మనలో దుర్బలులైనవా రాపంచదార తినుచో క్షయగ్రస్తులు కావచ్చును కాఫీ హోటళ్లలోనిట్టి ప్రమాదములు జరుగుటకు హెచ్చుగ నవకాశములు కలవు."

ఈ నాడు మెక్లీన్స్ టూత్ పేస్టుతో పండ్లను తోముకొంటివా?

ఔను, తోముకొంటిని!

మెక్లీన్స్
పెరాక్సైడ్ టూత్ పేస్టు
అన్ని స్టోరులలోను, కిరాణాలవద్ద దొరుకును.

2

కండరముల నొప్పులను తొలగించుటకు స్లోన్స్ తైలముకు మించిన మందు లేదు. ఈ తైలము బాధయుండు చోటున యి క్కి, రక్తమును ఒకచోట చేరకుండా చేసి, బాధను తొలగించును. బాధగా ఉన్నతావున క్రొత్తరక్తము నిచ్చి బాధను నిర్మూలించును. తైలము వాడిన వెంటనే గుణము కన్పించును.

75 సం॥ నుండి మీ వైద్యుడు దీనిని నమ్మి వాడిన రీతిగా మీరును దీనిని నమ్మి వాడవచ్చును. నొప్పులకు, వెణుకులకు, రొమ్ము పడిసెమునకు, వడుమునొప్పికి ఈ తైలము మంచి మందు. స్లోన్స్ తైలము సీసాను ఎల్లప్పుడు వెంటనుంచుకొనుడు. నేడే ఒకసీసాను కొనుడు.

స్లోన్స్ తైలము

A 22

దీపావళి బాదాలు

మురాడబాదులో 133 మంది అరెస్టు

మురాడబాదు, అక్టోబరు 25:—

దీపావళినాడు బాదమాడినందుకే అరెస్టులు చెయ్యరనేపిచ్చినమ్మగం చాలామందికి వుంది. సంయుక్త రాష్ట్రాల దొరతనంవారు ఈ విషయంలో కఠినమైన ఉత్తరువులు చేశారు. అందువల్ల మురాదాబాదు పోలీసువారు చాలా యిళ్లను సోదాచేసి 133 మందిని అరెస్టుచేశారు. (అ. ప్రె.)

దీపావళినాడు బాదమాడినందులకు సంయుక్త రాష్ట్రాలలో మొత్తం 3880 మందిని అరెస్టు చేశారు. గోరఖ్పూరులో 60 మందిని, ఫిజాబాదులో 50 మందిని, మిరాజ్పూరులో 31 మందిని, రోహ్తాగులో 27 మందిని, బాలఘాట్‌లో 16 మందిని, లక్నోలో 22 మందిని, మురాదాబాదులో 133 మందిని మొత్తం 334 మందిని అరెస్టు చేశారు. (యు. ప్రె.)

కరాచీలో దీపావళినాడు హరిజనులు కొట్టుకోవడం. వకడు చావడం

కరాచీ, అక్టోబరు 25:—

దీపావళినాడు కరాచీలో హరిజనులు వేడుకలు జరిపారు. హరిజనులలో రెండు పార్టీలున్నాయి. వేడుకలు జరిపినపార్టీవారు రెండోపార్టీవారిని వేడుకలకు పిలవలేదు. వేడుకలు జరిపినవారు యిల్లకురాగానే మమ్మతి సెందుకు పిలవలేదని రెండోపార్టీవారికిగారు. దాని మీద కొట్లాట ప్రారంభమయింది. వకడు చనిపోయాడు. నలుగురికి బలమైనగాయాలు తగిలాయి. పోలీసువారు 8 మందిని అరెస్టుచేశారు. (అ. ప్రె.)

దీపావళినాటకంలో ఒకయువకునికి తుపాకిగుండు తగలడం

కలకత్తా, అక్టోబరు 25:—

కలకత్తాలో దీపావళినాడు కొందరు వకనాటకాన్ని ఆడారు. ఆ నాటకంలో 17 యేళ్ల వయసుగల రణజీతుచక్రవర్తి అనే యువకుడికి ఆలీబర్దీఖానువేషం వేశారు. నాటకంలో నాయకపాత్రధారికిన్నీ ఆలీబర్దీఖానుకున్ను వాగ్వాదం జరుగుతుంది. తరువాత ఖానునాయకపాత్రధారిని తుపాకితో కాలుస్తాడు. ఆ నాటకం ప్లాటు యీలావుంది. రంగంమీద వున్నవారిచేతులల్లో వున్న తుపాకులలో గుళ్లుల్లేవు. ఖాను తుపాకికాల్చినట్లు నటించేటప్పుడు లోపల నిజమైనతుపాకిని కాల్చడానికి యేర్పాటుచేశారు. అందువల్ల ఆ సమయానికి సరిగ్గా లోపల తుపాకిని కాల్చారు. కాని రంగంమీద వున్న నాయకపాత్రధారి చేతిలో వున్న తుపాకిలోకూడా యెలాగో వక తూటా వుంది. అందువల్ల ఆసమయం ఖానుపాత్రధారిపుర్రెలోదూసివేశాడు. ఆ యువకుడినిక్షణంటనే ఆసుపత్రికి తీసికెళ్లారు కాని అతడు 24 గంటలు బ్రతికి చనిపోయాడు. నాయకపాత్రధారిని అరెస్టుచేసి జామీనుమీద వదిలేశారు. (అ. ప్రె.)

దీపావళిబహుమానం యియ్యలేదని కొట్టినందుకు కేసు

బొంబాయి, అక్టోబరు 25:—

బొంబాయివర్తకులకు దీపావళి క్రొత్తసంవత్సరం మొదటిదినం. ఆవాళ వారు యివ్వవలసిన బహుమానాలు యివ్వడం వుండదు. బొంబాయిలో దీపావళినాడు 8 మంది మనుష్యులు లాల్భాయి కపేరాజీ అనేవర్తకుడి దుకాణానికి వచ్చి బహుమతి అడిగారు. ఈవాళ యెవరూ బహుమతి అడిగడం మామూలేదని దుకాణంవారన్నారు. ఇస్తేకాని వల్లకాదని తుంటరులు కేకలువేశారు. యజమానులు దుకాణంలోపలుపలుమాశేశారు. తుంటరులు అప్పటికిమట్టుకు వెళ్లిపోయి మరికొంతసేపటికి ఒక యినుపకడ్డీని, ఒక యాసిడుసీసాను, ఒక పెద్దరాయి పట్టుకొనివచ్చారు. ఆతుంటరులు అదుకాణంవద్ద వున్న దుర్గభిభగవాను అనే అతనిని చాల బలమయిన దెబ్బలు కొట్టారు. ఆతనిని వైద్యశాలకు తీసుకువెళ్లారు. అతడు అపాయస్థితిలో వున్నాడు. ఆతుంటరులు ఆదారిని వెళ్లేవారందరిమీదను యాసిడుసీసాపోశారు. అందువలన జాలమందికి కళ్లుకాలింది. ఈ 8 మందిలోను నాయకులయిన యిద్దరిమీద పోలీసువారు కేసు చేశారు. వారిని రిమాండులో వుంచారు. (అ. ప్రె.)

అయోధ్య ఛీఫ్‌కోర్టు

బార్ అసోసియేషను విజ్ఞాపన

లక్నో, అక్టోబరు 25:—

అయోధ్య బార్ అసోసియేషనువారు నేడు గవర్నరువద్దకువెళ్లి ఔధ్ ఛీఫుకోర్టుయొక్క ఒరిజనల్ జూరిస్డిక్షను ఉంచవలసిన ఆవశ్యకతను తెలిపిరి.

ఇందువిషయమై భాగ్యత తనమంత్రులదనియు, వీనను తాను మంత్రులతో సన్నివిషయములను విచారింతు ననియు గవర్నరు చెప్పినట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

ఉత్కళంలో హిందీ పాఠశాలలో నిర్బంధంగా చెయ్యడం

కటకం, అక్టోబరు 25:—

ఉత్కళంలోకూడా పాఠశాలలలో హిందీని నిర్బంధంగా చేర్చడాన్ని గురించి దొరతనంవారాలోచిస్తున్నారు. ఉత్కళంలో హిందీని గురించి ప్రచారం చెయ్యడానికి కాకాకాలేల్కరుగారు వచ్చారు. (అ. ప్రె.)

అసామ్ ఆయిల్ కంపెనీ తగాదా

కంపెనీవారు ఒడంబడికకు విరుద్ధముగా చేయుట

డిగ్‌బాయ్, అక్టోబరు 25:—

అసామ్ ఆయిల్ కంపెనీవారికిని పనివారికిని తగాదా యేర్పడియుండెను. ఈ తగాదాను విచారించుటకు విచారణసంఘము (కోర్టు ఆఫ్ ఇన్‌క్వయిరీ) యేర్పరుపబడియుండెను. ఈ విచారణ సంఘమునెదుటి మహమ్మద్ ఇస్మాయేలు, అరవిందోదగుడు యిరువురు సాక్ష్యమిచ్చినతరువాత మహమ్మద్ ఇస్మాయేలు బర్తరఫ్‌చేయబడెను. ఇది ఒడంబడికకు విరుద్ధమని డిగ్‌బోయ్ లేబరు యూనియను కార్యదర్శి ప్రకటనగానిచ్చియున్నాడు. మహమ్మద్గారు ఇస్మాయేలును బర్తరఫ్ చేయరాదనియు, విచారణసమయమున సెవ్వరిని కక్షింపను అని కంపెనీవారు వాగ్దానము చేయుటకు డిట్లుచేయుట వాగ్దానభంగమనియుయూనియన్ న్యాయవాది సంతోష్‌బాబుగారు తెలిపిరి. ఇట్లు జరిగెనందుకు కంపెనీన్యాయవాది చింతించి సాక్షిని తిరిగి పనిలోపెట్టుకొందుమని వాగ్దానము వచ్చువరకు వ్యవధికావలెనని కోరెను. ఇతర సాక్షులు సాక్షమివ్వ నిరాకరించిరి. కేసు 24 వ తారీఖువరకు వాయిదావేయబడెను.

యూనియనులో సభ్యులగు గివేలనుండి 28తారీఖు మధ్యాహ్నము కార్మికనాయకుడగు సుధీంద్రప్రమాణిక్ గారి అధ్యక్షతను సభచేసిరి. ఇదివరకు కలకత్తా మేయరుగానుండిన సంతోష్‌బాబుగారు సభలో నుపన్యసించిరి. పనివారిలోగల అశాంతిని ప్రకటించుచు శామ్యమను తీర్మానమును సభవారు గావించిరి.

కేసు 24 తారీఖున ప్రారంభముకాగానే సాక్షిని తిరిగి పనిలో పెట్టుకొనుటకు కంపెనీవారు న్యాయవాది నిరాకరించెను. కంపెనీవారి నైఖరికి యూనియనువారు దుఃఖము వెలిబుచ్చి యితరులను సాక్ష్యమివ్వకుండచేసిరి. విచారణ జరుగుకాలములో జనరల్ నూటెంసు చేయరాదని ఒడంబడికలో నుండెను. ఇప్పుడు ఈనియమమును తొలగించి సభచేయుటకు యూనియనువారు స్వాతంత్ర్యము గయికొనుచున్నారు. స్థితిగతులు చాల విషమముగానున్నవి. పనివారిలో తీవ్రమగు అశాంతి ప్రబలియున్నది. (అ. ప్రె)

కాన్పూరుజిల్లాలో బందిపోటు దొంగతనాలు

కాన్పూరు, అక్టోబరు 25:—

గత వారంలో కాన్పూరుజిల్లాలో చాలా బందిపోటుదొంగతనాలు జరిగాయి.

షియాలీ పోలీసుస్టేషను కుపైన చెందిన భోలను వేరా గ్రామంలో రామప్రసాదు అనే అతనియింట్లో దొంగతనం చెయ్యడానికి సాయుధులైన 20 మంది దొంగలు వచ్చారు. దొంగలకు గ్రామస్తులకు కొట్లాట జరిగింది. దొంగలలో వకడు చనిపోయాడు. మరియిద్దరిని గ్రామస్థులు పట్టుకున్నారు. గ్రామస్థులలో ఏడుగురికి గాయాలు తగిలాయి. తక్కిన 17 మంది దొంగలున్ను చాలాసొత్తులను తీసుకొనిపారిపోయారు.

మరివక గ్రామంలోకూడా దొంగలు చాలా సొత్తులను తీసుకొనిపోయారుకాని వారిలో వకడుమాత్రం దొరికిపోయాడు. ఆగ్రామంలో దొంగలు చాలా షరువులను చంపేశారు.

మరివకగ్రామంలో 15మంది సాయుధులైన దొంగలు గ్రామస్థులమీద తుపాకులు కాల్చారుగాని గ్రామస్థులలో యెవరికీ గాయాలు తగుల లేదు. (అ. ప్రె.)

బొంబాయిలో మతకలహం కొద్దిలోతప్పింది

అర్ధరాత్రివేళ త్రాగుబోతుల తందనాలు

బొంబాయి, అక్టోబరు 26:—

మున్గగు త్రాగిన హిందువులు బొంబాయిలో డంకనాల్ రోడ్డుదగ్గర అర్ధరాత్రివేళ తందనాలు ద్రొక్కుచు ఒక పఠాన్ పైపడగా, వాడు ఎదురుతిరిగితే దెబ్బలాట జరిగెను. ఇంతలో పదిమంది గూర్గారు. ఇది మతకలహాంకింద పరిణమించేదే! పోలీసులు సమయానికివచ్చి శాంతిపరచారు. డంకనాల్‌రోడ్డుపై కాందు గుడి దగ్గర పోలీసుల రాత్రి కాపాలా యుంచిరి. ఇప్పుడు శాంతి ఏర్పడియున్నది. (అ. ప్రె.)

బొంబాయిరాష్ట్రపు రేడియో లైసెన్సుదార్లకు బహుమతి

బొంబాయి, అక్టోబరు 25:—

అఖిలభారత రేడియో బొంబాయిస్టేషను వారు రేడియో మోటళ్ల సంఖ్య ఎక్కువగునట్లు ప్రోత్సహించు నుద్దేశముతో రేడియో లైసెన్సుదార్లకు బహుమతు లివ్వవలెనని అమలులో పెట్టదలచినట్లు తెలియుచున్నది. ప్రస్తుతము బొంబాయిరాష్ట్రమున 20 వేల రేడియో లైసెన్సుదార్లు ఉన్నారు. వారి సంఖ్య 25 వేలకు పెరిగినందులకే చీట్లువేసి లైసెన్సుదార్లలో కొందరికి బహుమతు లివ్వవలెనని యుద్దేశ్యములు కలదు. (అ. ప్రె.)

యూరోపియను ఒక స్త్రీని చంపి తాను చావడం

కేప్టను ఇ. యే. వై. మెకోవను సార్జెంటు జే. ఏ. మెకినరునతి

లాహోరు, అక్టోబరు 25:—

లాహోరు సామ్సుహోటెలులో ఒకగదిలో వజీరుస్థానులో డాక్టరుగావున్న కేప్టను ఇ. యే. వై. మెకోవను అనే పాశ్చాత్యుడున్ను రావల్పిండిలో పైనికోద్యోగిగా వున్న సార్జెంటు మేజరు జే. ఏ. మెకినరు అనే పాశ్చాత్యుని నతియున్ను చచ్చిపడివున్నారు. వారి శరీరాలలో తుపాకి గుండ్లుదూరిన గురుతు లున్నాయి.

మెకినరునతి యీ నెల 21 వ తేదిని యీ హోటెలుకు వచ్చింది. కేప్టను మెకోవను 7 రోజులనుంచి హోటెలుహోటెల్లో వుంటున్నాడు. తాను వానాలో యిండియను మిలిటరీ హాస్పటలులో డాక్టరుగావున్నానని అతడు ఆహోటెలువారికి తెలియజేశాడు.

వారు మృతికొందినగదిలో ఒకపెట్టెలో చాలా తూటాలున్నాయి. ఆరుతూటాలు కాల్చబడివున్నాయి. ఆ స్త్రీశరీరంమీద నాలుగు గాయాలున్నా పురుషుడి శరీరంమీద ఒకగాయమున్నా వున్నాయి.

భవనం సామ్సుహోటెలు ఆవరణలో కొక భవనానికి కొన్నియిళ్ల తరువాత వున్న వకయింటి గదిలో యీదారుణం జరిగింది. ఆయిల్లు కూడా యీహోటెలువారిదే. ఇద్దరికి ప్రాణాలుపోయాయిగాని, శరీరరాలింకా చల్లబడిపోలేదు.

నిన్నరాత్రి 10 గంటలప్పుడు యేదోవక గదిలో పిస్తోలుకాల్చిన ధ్వని హోటెలులో వున్నవారికందరికి వినపడింది. చాలామంది ఆ ధ్వని వచ్చినయింటికి వెళ్లారు. వారు ఆగదితలుపును తోసేసరికి ఆస్త్రీ వకకుర్చీమీద చనిపోయివుంది. ఆమె తలమీదా రొమ్ముమీదా తుపాకిగుండ్లవలన కలిగిన నాలుగుగాయాలు కనపడ్డాయి.

ఆపురుషుడు చనిపోయి కింద పడివున్నాడు. వానిచెనివద్ద తుపాకిగుండువల్ల కలిగిన గాయం వుంది. వానిదగ్గర నే, రివాల్వరు పడివుంది. హోటెలువారు పోలీసువారికి తెలియజేశారు.

పోలీసువారు వెంటనే అక్కడికి వచ్చి ఆ రెండు శవాలనూ శవాలగృహానికి పంపించారు. ఆ గదిలోవున్న వస్తువుల నన్నిటిని తీసుకొని పోయారు. ఈవాళ ప్రొద్దున్న సివిలుసర్జను శవాలను పరీక్షచేశాడు.

తరువాత వారిశరీరాలలో దూరివున్న గుండ్లను తీసి, కంటోనుమెంటు అధికార్లకు పంపించారు రావల్పిండిలోవున్న ఆమెభర్తపరున్నూ వానాలో వున్న అతనిమిత్రులకున్ను టెలిఫోనులో తెలియజేశారు. (అ. ప్రె.)

బీహారు రాష్ట్ర కాంగ్రెసు సంఘము

నవంబరు 3 వ తేదీన సమావేశమగును

పాట్నా, అక్టోబరు 23:—

నవంబరు 3 వ తేదీన జరుగబోవు బీహారు రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారి అజెండాలో మంత్రులు చేసిన పనినుగూర్చి చర్చింతురు. కాంగ్రెసువాళ్ళమని చెప్పకుంటూ కాంగ్రెసు మంత్రులకు వ్యతిరేకముగా పనిచేయువారల విషయమై ఆలోచింపబడును. సింగ్‌బమ్ జిల్లాను రెండుగా జేయవలసినదని అ. భా. కాం. సంఘ కార్యాలయమునుండి పంపబడిన జమ్షెడ్‌పూరు ప్రజల మహజరును గయాపురపాలకసంఘం తగవులు, బిల్లాబోర్డు ఎన్నికలు, పురపాలనములు, చతురానందదాసుగారి మరణముచే ఏర్పడినకాళీ స్థానమును నింపుటకు ఒక అభ్యర్థి నియామకం జరుగును.

భగల్‌పూర్ కలహములు రాంచిజిల్లా కాంగ్రెసు తగవులు పరిష్కరణలోల్సు తయారుచేయడానికి కాలపట్టిక, డెలిగేట్ల ఎన్నికలు, కిసాన్, కార్మికశాఖల నివేదికలు రాష్ట్రీయసంఘంవారి ఆధ్వర్యంక్రింద నడచిన జాతీయ ముస్లిముల నివేదికలను చర్చింతురు.

రాబడిపన్ను బిల్లు

సెలెక్టుకమిటీ విచారణ

న్యూఢిల్లీ, అక్టోబరు 25:—

రాబడిపన్ను బిల్లును విచారించుటకు కేర్పరుపబడిన సెలెక్టుకమిటీవారు ఉదయము సభ చేసిరి. భీమాకంపెనీలపై రాబడిపన్ను యెట్లు విధింపవలెనను విషయమై ఇన్‌ష్యూరెన్సు ఆక్టు అర్జీలను పరీక్షించుటకు కమిటీవారు సాయంత్రము నాలుగు గంటలకు మరుసారి సమావేశ మగుదురు.

అన్సెస్సుమెంటుగుండి అపీలు చేయువిషయమై ఒడంబడిక కుదుర్చువిషయమై దేశాయిగారు ఆర్థికసభ్యునితోను, రెవిన్యూ సెంట్రల్ బోర్డుతోను యిదివర కొకసారి సంప్రదించి యుండిరి. ఇట్టి అపీళ్లు పరిష్కరించుటకు ఓకట్రిబ్యూనల్‌గాని, రిఫరీలబోర్డుగాని యుండవలెనని వర్తకులు కోరియుండిరి. ఇందువిషయమై కమిటీలో సభ్యులకు ఒడంబడిక కుదురలేదు. కనుక యిందు విషయమై దేశాయిగారు సుంకపు ఆర్థికసభ్యుని, సెంట్రల్ రెవిన్యూబోర్డు సభ్యులను చూడుగు.

సెలెక్టుకమిటీ రేపు మధ్యాహ్నము సమావేశమై పని పూర్తిచేయును. కమిటీనివేదిక సమర్పించబడు చున్నది. (యు. ప్రె.)

బీహారులో బెంగాలీల హక్కుల సమస్య

కలకత్తా, అక్టోబరు 26:—

బీహారులో బెంగాలీల హక్కుల సమస్యను గురించి రాజేంద్రప్రసాదుగారు ఒక దీర్ఘమైన నివేదికను భారత కాంగ్రెసు కార్యవర్గసంఘంవారికి పంపారు. "అన్నిరాష్ట్రాలలోను ఆరాష్ట్రంలోను ప్రభుత్వోద్యోగములను యిచ్చేవిషయంలో తరతరాలనుంచి ఆ రాష్ట్రంలో పుట్టిపెరుగుతూవున్నవారికి ప్రాముఖ్యతను యిస్తూవున్నారు. ఒక్క బీహారులో మాత్రమే యీలాగు జరుగడంలేదు. యే రాష్ట్రంలోనైనా సమర్థులు లేనప్పుడు మాత్రమే యితర రాష్ట్రాలవారికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. కాబట్టి బీహారులో మాత్రం యీ నిబంధనలను మార్చాలనడం న్యాయంకాదు. ఈ నిబంధనలు కాంగ్రెసుపద్ధతికిన్నీ యిండియా ప్రభుత్వ చట్టానికిన్నీ పూర్తి విరుద్ధంగా లేవు. బెంగాలీలను బీహారులను ఒక్క మోస్తరుగానే చూడాలి. బెంగాలీలు డోమిసయిలు సర్టిఫికెట్లను చూపాలని బీహారులు కోరగూడదు. పదేళ్ళపాటు బీహారులో స్థిరంగావున్నవారి నందరిని బీహారులుగానే చూడాలి" అని రాజేంద్రప్రసాదుగారు వ్రాశారు (యు. ప్రె.)

డైయావాన్‌లో మతకలహము

పోలీసులరక్షణ

పాట్నా, అక్టోబరు 25:—

పాట్నా జిల్లాలోని డైయావానా గ్రామంలో మత కలహము జరుగునని పోలీసులు, అధికారులు వెళ్లిరి.

మసీదుస్థలంలో రెండువిగ్రహములు కనిపించగా వాటిని పూజించుటకు, ఇంకా విగ్రహాలేమైనా యున్నాయేమో వెదుకుటకు హిందువులు ఊరేగింపుతో పోయిరి. ఇది క్రితం జూలైలో జరిగెను. అప్పటినుండి ఇరుమతముల వారికి ద్వేషము పెరిగినది. [అ. ప్రె.]

సి. హెచ్. గిడ్నీగారు

హైద్రాబాదు క్రొత్త రెసిడెంటు

హైద్రాబాదు (దక్కను) అక్టోబరు 26:—

లెఫ్టినెంటు కర్నల్ సి. హెచ్. గిడ్నీగారు హైద్రాబాదు సంస్థానం క్రొత్త రెసిడెంటు నిన్న సాయంత్రమిచ్చటకు వచ్చిరి. వెళ్ళిపోవుచున్న రెసిడెంటుగారు, ఇతర అధికారులు క్రొత్తవారికి స్వాగతమిచ్చిరి. గిడ్నీగారు 31 వ తేదీన ఛార్జు తీసుకొందురు. సర్ డంకన్ మెకంజీగారు భార్యతోగూడ ఇంగ్లండు పోదురు. (అ. ప్రె.)

రైలుక్రింద పడి చావబోయినస్త్రీని కాపాడడం

బొంబాయి, అక్టోబరు 25:—

బొంబాయిలో ఒక పేటలో ఒకరైలుస్టేషను వద్ద రైలురావడానికిముందుగా రైలుక్రిందపడి చావడానికి ఒక స్త్రీ పట్టాలమీద పడుకుంది. దూరపుదిగ్గులు వాలింది. అంతలో శంకరరావు అనే పోర్టరుచూసి ఒక్కవురుకునపోయి ఆమెను లాగేశాడు. వెంటనే రైలువచ్చింది. ఒక్కక్షణం కంటప్పింది. ఆత్మహత్య చేసుకోపోయినందుకు ఆమెమీద కేసువేశారు. (అ. ప్రె.)

బట్టలను దొంగిలించినందుకు ఒకకనిస్టేబుమీద కేసు

కలకత్తా, అక్టోబరు 25:—

ఈ నెల 23 వ తేది రాత్రి లాలుబజారు పోలీసుస్టేషనులో యిద్దరు కనిస్టేబులు స్టోరు రూములోప్రవేశించి దొంగతాళంతో తాళంతీసి 800 రూపాయిలు ఖరీదుగలబట్టలను దొంగిలించారు. వారిలో ఒకనిని అరెస్టుచేశారు. వానివద్ద బట్టలుదొరికాయి. (అ. ప్రె.)

ఫిజీలోని భారతీయులు

కుంజ్రూగారికి ఆహ్వానము

న్యూఢిల్లీ, అక్టోబరు 26:—

ఫిజీద్వీపంలోని భారతీయులు పండితహృదయనాథ కుంజ్రూగారికి ఆహ్వాన మిచ్చుటకు ప్రయత్నములు చేయుదున్నారు. అక్కడి ఆయన రెండు వారములుండి అనేక సభలలో ఉపన్యసింపను. 30 అక్టోబరున జరుగుబోవు అఖిల ఫిజీభారతీయుల సభలోను కార్యక్షమత వహింపవలసినదిగా వారిని కోరిరి. [అ. ప్రె.]

జూదగాండ్ర అరెస్టు

ఝాన్సీ, అక్టోబరు 26:—

ఝాన్సీజిల్లాలో దీపావళిపండుగ సందర్భంలో జూదమాడే వారిని 150 మందిని అరెస్టుచేసిరి. ఝాన్సీలో 50 మందిని అరెస్టుచేసి జామీను పై వదిలిపెట్టిరి. కాంగ్రెసువారు జూదమాడకుండా కాపరి కాపరి. [అ. ప్రె.]

వెస్టిండీసు రాయల్ కమిషను

మైసన్‌గారు ఇండియాప్రతినిధిగా వెళ్లుచుండుట

న్యూఢిల్లీ, అక్టోబరు 25:—

వెస్టు ఇండీసు రాయల్ కమిషను యెదుట భారతీయులపక్షము వాదించుటకు ఇండియా ప్రభుత్వమువారిచే నియమింపబడిన మైసన్, ఐ. సి. ఎస్. గారు డిసెంబరు ప్రారంభములో లండను వెళ్లును. లండనునుండి ఆయన జమైకా వెళ్లును. కమిషనువారు బ్రిటిష్‌గయానా, ట్రినిడాడ్, జమైకాల విషయము విచారించునప్పుడు మైసన్‌గారు అచ్చటనుండి సంగతిసందర్భములను జాగ్రత్తగా కనిపెట్టియుందురు. కొలనీలవిషయమై 1939 సం॥ జనవరినుండి మార్చివరకు కమిటీవారు విచారింతురని తెలియుచున్నది. (అ. ప్రె)

మీ పండ్లను బ్రష్‌తో తోమినంత మాత్రమున సరిపోదు. ఫార్ హేన్సుతో పండ్లజబ్బును పోరాడి చిగుళ్లను, పండ్లను కాపాడును.

రెండువిధముల వనికివచ్చు ప్రఖ్యాతిగాంచిన యీ డెంటిస్ట్రీస్ నోటి వారోగ్యపరచి, పండ్లను కాంతిగాను చిగుళ్లదృఢముగాను ఆరోగ్యముగాను ఉండును. నేటినుండి ఫార్ హేన్సు వాడుము.

ముల్లర్, మాల్లెన్ & కో., ఇన్‌కా.
డిపార్టుమెంటు M-2 పో. బా. 2, మదరాసు.
ఆర్డ్యూ ఉచిత మాదిరిని పంపుడు.
పేరు.....
అడ్రసు.....

Forhan's

పండ్లను శుభ్రపరచును. చిగుళ్లను కాపాడును



మీ పండ్లకు చిగుళ్లకు సరియైన టూత్ పేస్టు
డా. ఆర్. జె. ఫార్ హేన్సువారి ముఖ్య విషయము.

మూలశంఖ వలన జీవితము నిర్భరమగుచున్నది. అయితే ఇప్పుడు బాధపడ నక్కరలేదు!

"రెక్టో - సిరాల్"

క్రొవ్వు చేరని దివ్యౌషధము

మూలశంఖను కుదుర్చును. తిరిగి రానీయదు.

మూలశంఖవలన యెంత బాధ కలుగుచున్నది! నీకు అది బాధను కలుగజేయుటయే గాక మానసిక దౌర్బల్యమును మరియు కలుగజేయుచున్నది. క్రొవ్వుచేరని "రెక్టో సిరాల్" అను దివ్యౌషధము కనిపెట్టబడు నంతవరకు శస్త్రచికిత్స చేయబడుచుండెను. "రెక్టో - సిరాల్" వలన వెంటనే పోవు. మూలశంఖ క్రమేణ తగ్గి బాధ పూర్తిగ నివారణ యగుచున్నది. వెంటనే మూలశంఖ నివారణ కావలెనంటే "రెక్టో - సిరాల్" కొరకు వ్రాయుడు. దీని నుపయోగించిన శస్త్రచికిత్స అవసరములేదు. రెండు సైజులలో దొరుకును ధర రు 2-8-0, రు 1-8-0.

అన్ని మందులషాపులలో దొరుకును లేదా

కౌంటినెంటల్ డ్రగ్ కంపెనీ,
పో. బా. 996 బొంబాయికి వ్రాయుడు.



బీహారు భూ శాసనములు

కాంగ్రెసు వాగ్దానాన్ని సఫలపరిచినాయి

రైతులకు రాజేంద్రబాబుగారి సమాధానం

పాట్నా, అక్టోబరు 25: —

బాబూ రాజేంద్రప్రసాదు గారు ఎన్నిక సమయాన కాంగ్రెసు చేసిన వాగ్దానాన్ని బీహారు ప్రభుత్వం సఫలపరిచిందని రైతుల కీ క్రింది విధంగా సమాధానం చెపుతున్నారు:

శిస్తు తగ్గింపు

ప్రభుత్వానికి రైతులు చెల్లించే శిస్తులోను జమీందారుపై రైతులు చెల్లించే శిస్తులోను తగ్గింపులు చెయ్యాలని ఫైజ్‌పూరు కాంగ్రెసు తీర్మానిస్థింది.

బీహారులో పర్మనెంటు సెటిల్మెంటు పద్ధతి అమలులో ఉన్నది ప్రభుత్వానికి సరాసరి పన్ను చెల్లించే పద్ధతి లేదు. ప్రతిరైతూ జమీందారుకే పన్ను చెల్లిస్తున్నాడు, చాలా జిల్లాలలో శిస్తు డబ్బురూపంగానే చెల్లిస్తున్నారు గాని పాట్నా గయా జిల్లాలలోను, భాగల్పూరు జిల్లాలలో కొన్నిప్రాంతాలలోను, శిస్తు ధాన్యరూపంగానే చెల్లిస్తున్నారు. డబ్బురూపంగా చెల్లించేశిస్తుమొత్తం ధాన్యంధరతో పాటు హెచ్చుతూతగ్గుతూ ఉంటుంది. గత 25 ఏళ్లలో డబ్బురూపంగా చెల్లించే శిస్తు అమితంగా హెచ్చింది.

శిస్తు తగ్గింపు

అందువల్ల 1911 లో ఉన్న పరిమితికి దీనిని తగ్గిస్తూ బీహారుకాంగ్రెసు ప్రభుత్వంవారు చట్టం చేశారు. ఈ చట్టంలోని ఈ క్లాజు వర్తించదని సంవర్ధాలలో, శిస్తును న్యాయమైన పరిమితికి తగ్గించటానికి చట్టం ఏర్పాటు చేస్తున్నది.

ఆదాయం చాలా తక్కువ వచ్చే భూముల మీద అసలే శిస్తు విధించ కూడదని ఫైజ్‌పూరు తీర్మానంలో ఒక అంశం తెలుపుతున్నది. అ ఒక్కొక్క జిల్లాలోను లక్షకన్న ఎక్కువమంది భూమిగలవారున్నారు. ఎవరికి భూముల్లిట్టిభూములో పరీక్షచేసి తెలుసుకోటానికి కొంతకాలం పట్టక తప్పదు.

భూమ్యాదాయం మీద ఆదాయపు పన్ను

భూమి మీదవచ్చే ఆదాయం మీద ఆదాయపు పన్ను విధించటం, ఫైజ్‌పూరు తీర్మానంలోని మూడవ అంశం. జమీందార్లు ప్రభుత్వానికి భూమి శిస్తు రూపంగా చెల్లించవలసిన మొత్తం పర్మనెంటు సెటిల్మెంటు మూలంగా 'ఇదివరకే నిర్ణయమైనది. దానిని హెచ్చించడానికి వీలులేదు. కాని వారు భూమ్యాదాయంపైన ఆదాయపు పన్ను విధించడానికి క్రొత్త రాజ్యాంగచట్టప్రకారం వీలున్నది. ఏటా 5 వేల కంటె భూమిమీద ఎక్కువ ఆదాయం వచ్చేవారికి ఆదాయపు పన్ను విధించే చట్టం చేశారు. ఈ పన్ను జమీందార్ల మీదపడుతున్నది. ఈపన్నురూపంగా ఏటా ముప్పైనలభై లక్షలు వారు చెల్లించవలసి ఉంటుంది.

నీటితీరువ తగ్గింపు

పంటకాలువలను తవ్వించటానికి ప్రభుత్వాని కయ్యేవ్యయం, పంటకాలువలను ఉపయోగించుటకునే వారిదగ్గరనుండి నీటితీరువరూపంగా వసూలుచెయ్యటం న్యాయంగాని పంటకాలువలను ఉపయోగించనివారిమీద పన్నువిధించి ఈమొత్తం వసూలు చెయ్యటం అన్యాయం గనుక నీటితీరువను విశేషంగా తగ్గించటానికి వీలులేదు. కాబట్టి ఫైజ్ తీర్మానంలో నీటితీరువను తగ్గించాలని తెలిపే అంశాన్ని మితంగామాత్రమే అమలుపరచటం సాధ్యం.

అన్యాయపు వసూళ్ల ఆపుదల

జమీందారు తన శిస్తు మొత్తంగాకుండా ఇతర విధాల రైతులనుండి వీమీరాబట్టుకోరాదనీ, రాష్ట్రంలో ఎక్కడాగూడా పొలాలలో ఇష్టం లేనివారిని నిర్బంధించి కూలీలుగా పని చేయించుకోరాదనీ ఈ రాష్ట్రంలో ఇదివరకే చట్టాలున్నాయి. ఆ చట్టాలను కాంగ్రెసు ప్రభుత్వంవారు ఎక్కువ బిగువుచేశారు. శిస్తుగాక ఇతర బాబతుల క్రింద రైతులదగ్గరనుండి వసూలుచేసే జమీందారూ 6 నెలల ఖైదుశిక్షకు 500 రూపాయలకుపాత్రుడవుతాడని క్రొత్తచట్టం చేశారు.

కౌలుదార్లకు భూమిలో స్థిరమైన హక్కు

కౌలుదార్లకు భూమిలో స్థిరమైన హక్కు ఏర్పరచటం ఫైజ్‌పూరు తీర్మానంలో ఇంకో ముఖ్యమయినఅంశం. ఈ స్థిరమయినహక్కు వంశపారంపర్యంగా ఉండాలన్నారు. పొలాలలో ఇళ్లుకట్టుకోవానికీ, చెట్లువెయ్యడానికీ అధికారముండాలని తెలిపారు. బీహారులో పరిస్థితులు మునుపటికుండీకూడా ఇందు కనుకూలంగానే ఉన్నాయి. 12 ఏళ్లు ఒక గ్రామంలో ఒక పొలంలో కౌలుదారుడుగా పనిచేస్తే అతడికౌ పొలంమీద మాత్రమే గాక, అతడు కౌలుదారుడుగా సేద్యంచేసే ఇతర పొలాలమీదగూడా జిరాయితీహక్కేర్పడుతున్నది. జిరాయితీహక్కు వంశపారంపర్యమైన హక్కుగాఉన్నది. కాబట్టి ఇందుకు చట్టం చేయడానికి అవసరం లేకపోయింది. లోపాయకారి కౌలుదార్లు (అ ఇన్ రయుడ్స్)కు మాత్రం ఇట్టిహక్కు లివ్వడకు లేవు. 12 ఏళ్లుగా భూమిలో లోపాయకారి కౌలుగా పనిచేస్తే అతడికి జిరాయితీ హక్కేర్పడుతుందని కాంగ్రెసు ప్రభుత్వంవారు ఇప్పుడు చేసిన వాగ్దానాలను బీహారుప్రభుత్వం చేసిన వాగ్దానాలకు పోలిస్తే అవి చిన్నచిన్న పొలాలుగల భూస్వాములు సహకార పద్ధతిపైన సమష్టి వ్యవసాయం చేసే పద్ధతిని అమలుకు తీసుకురావాలని ఫైజ్‌పూరుతీర్మానం తెలుపుతున్నది. ఈ అంశాన్ని అమలుకుతీసుకునివచ్చే ప్రయత్నం బీహారుప్రభుత్వం ఇంకా చెయ్యలేదు.

ఋణభారము

రైతుల ఋణభారాన్ని తగ్గించాలని ఫైజ్‌పూరు తీర్మానం తెలుపుతున్నది. ఋణదాతలు ప్రభుత్వంవారిచేత రిజిస్టరుచేయించుకొని వడ్డీవ్యాపారాని కనుమతి పొందాలి లేకపోతే, ఋణాలు రాబట్టుకోటానికి వారువేసేవ్యాజ్యాలు చెల్లవని శాసించే ఒకచట్టాన్ని చేశారు. ఋణముల రాజీ చట్టం, చెయ్యటం ఇప్పుడు యోచనలోఉన్నది. ఈచట్టం బిల్లురూపంగా తయారవుతున్నది. ఈ రెండుచట్టాలు రైతుఋణభారాన్ని చాలావరకు తగ్గిస్తాయి.

శిస్తు బాకీలు

ఏటేటా శిస్తుచెల్లించలేక పోవటంవల్ల బాకీ పడిఉన్న మొత్తాలను రద్దుచెయ్యటానికి రెండు విధాలుగా బీహారు ప్రభుత్వం ప్రయత్నించింది. శిస్తుబాకీలకోసం అమ్మివేసిన భూములను జమీందార్లు కొని అనుభవిస్తున్నారు. ఈభూమిని మళ్లీ పూర్వపు సొంతదారుల కిప్పించటం మూలంగా శిస్తుబాకీని రద్దుచేశారు. ఇట్లా శాసించే చట్టానికి బక్షత్ భూములచట్టమని పేరు. 1911 నుండి 1937 లోగా శిస్తును హెచ్చించినా, 1929 నుండి 1937 లోగా అమ్మియుండినా, 1911 నుండి 1937 లోగా శిస్తు ధాన్యరూపంగా గాక డబ్బురూపంగా చెల్లించాలని నూర్పు చేసియుండినా, భూములను జమీందార్లిచ్చివేయవలసిందే. రెవేలకులోగా భూమిమీద ఆదాయంవచ్చే చిన్నజమీందార్లను మాత్రమే ఈచట్టంలోనుండి మినహాయించారు.

శిస్తుబాకీల కోసం అమ్మినభూములను తిరిగి ఇచ్చివెయ్యటం ఒక్కటేగాదు. శిస్తుబాకీల తగ్గింపుకు తీసుకున్న చర్య ఇతరుల విషయంలో ఏటి శిస్తును ఇప్పుడు ఎంతతగ్గిస్తారో, శిస్తు బాకీల మొత్తంలోగూడా ఆలెక్క ప్రకారము తగ్గించాలని శాసించారు. అనగా అప్పటి శిస్తుప్రకారం గాక ఇప్పుడు తగ్గించిన శిస్తుప్రకారం శిస్తుబాకీమొత్తాన్ని లెక్కగూడా లన్నమాట. తమ ఆర్థికతాహతునుబట్టి శిస్తు బాకీని తగ్గించవలసిందని కలెక్టరుకు విన్నవించుకోటానికికూడా రైతులకు హక్కిచ్చారు.

శిస్తుబాకీ వసూలుపద్ధతి

ఈ శిస్తుబాకీలను వసూళ్లు చెయ్యటానికి అమలులో ఉన్న కఠినపు పద్ధతులను రద్దుచేశారు. సివిలుకోర్టులో వ్యాజ్యెంగూలంగా ఇతర బాకీలు జలనే రాబట్టుకోటానికి వీలుండేది. కొందరు జమీందార్లకు, (జమీందార్లంటే శిస్తువసూలు చేసే అధికారమున్న ఇతర భూస్వాములుకూడా అని అర్థం) రెవిన్యూ కోర్టులోపోయి సర్టిఫికేటు సంతకం చేసి శిస్తుబాకీనిరాబట్టుకునే అధికారముండేది. ఈ సర్టిఫికేటుపద్ధతిని పూర్తిగారద్దుచేసి సివిలుకోర్టుదావా అవకాశాన్నితగ్గించారు.

అందరికీ చెందిన సచ్ఛిక మైదానాలను ఏర్పాటుచెయ్యవలసినదిగా ఫైజ్‌పూరు తీర్మానంకోరినదిగాని, ఎవరిహక్కులోనులేని భూమిలేగినంతగా చాలా జిల్లాలలో దొరకకపోవటం ఇట్లా చెయ్యటానికి ఆటంకంగా ఉన్నది.

వ్యవసాయకూలీల కూలీ

రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయకూలీలకు ఫలానిపరిమితికన్న తక్కువగా కూలీ ఇయ్యరాదని శాసించగలిగేనిమిత్తం వివిధ జిల్లాలలో ఎంత కూలీ ఇస్తున్నారో విచారణచేయిస్తున్నారు.

ట్రాన్స్‌ఫరు ఫీజురద్దు

జిరాయితీ హక్కు కౌలుదారుడి కున్న భూములను పూర్తిగాగాని, కొంతగాని ఇంకొక కౌలుదారుడికి మార్చటానికి వెనక వీలులేదు. 1926 లో జమీందారుడికి ఫీజు చెల్లించి మార్చవచ్చునని చట్టంచేశారు. ఫీజు చెల్లించకుండా మార్చడానికి హక్కున్నదని కాంగ్రెసు ప్రభుత్వంవారు చట్టం చేశారు.

తన భూమిలో కొంతభాగం ఒక డింకొకడికి అమ్మితే ఆకొన్నవాడు తాను చెల్లించవలసిన శిస్తు ఎంతో వేరుగా నిర్ణయించవలసిందని కోరుతూ జమీందారుకు దరఖాస్తు పెడితేఅస్వదుమాత్రమే డిప్టిబ్యూషన్ ఫీజుక్రింద భూమిని కొన్నవెలలో 25 వ భాగం చెల్లించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఫైజ్‌పూరు తీర్మానంలో ఈవాగ్దానం లేకపోయినా, అవసరాన్నిబట్టి కాంగ్రెసుప్రభుత్వంవారికి సౌకర్యం కలుగచేశారు.

చెఱుకు రైతు

ఇటువంటిదే ఇంకొకటి చెఱుకు రైతు విషయం చక్కెర ఫ్యాక్టరీలు ఉపయోగించగలిగేటంతకన్న ఎక్కువ చెఱుకును రాష్ట్రంలో పండించారు. చెఱుకు ధరను తగ్గింపచేసి ఎక్కువ చెఱుకుఫ్యాక్టరీలుపయోగించేటట్లాకర్షణకల్పించటానికి పూర్వపు ప్రభుత్వంవారు ప్రయత్నించారు. ఇందువల్ల చెఱుకుపండించేవారికి అపారనష్టంకలిగింది. కాంగ్రెసుప్రభుత్వంవారు చెఱుకుపండించేవారుల కష్టం నివారించటానికి చెఱుకును ఇంతకన్న తక్కువధరకు కొనటానికి వీలులేదని సంయుక్తరాష్ట్రప్రభుత్వంతో కలిసి ఉత్తర్వునేశారు. రయిలుస్టేషనులకు పోయి తెచ్చుకుంటే మణుకు 8 ఆణాలకానీ, ఫ్యాక్టరీ గడువద్దకుతీసుకురావాలంటే 5 ఆణాలు పెట్టి ఫ్యాక్టరీదారులు కొనవలసిందే. అంతకుతక్కువకు వీలులేదు. పూర్వం మణుకు చెఱుకువెల నిమ్మ ఆణాలుమాత్రమే ఉండేది. ఈచెఱుకు ధర హెచ్చింపవల్ల చక్కెరఫ్యాక్టరీదారులకు నష్టంకలుగటానికిబదు లాభమేకలిగినట్లు తెలుస్తున్నది.

కాబట్టి కాంగ్రెసు ఎన్నిక సమయాన చేసిన వాగ్దానాలను బీహారుప్రభుత్వం చాలావరకు నెరవేర్చిందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

(యు. ప్రె.)

ఢెంకనలు అల్లరులు:

రాజాగారితో సంభాషణ

కలకత్తా, అక్టోబరు 26: —

తూర్పు యేజన్సీ రెసిడెంటుతో మాట్లాడడానికి ఢెంకెనలు రాజాగారు కలకత్తా వచ్చారు. రాజాగారు యీవాళ మధ్యాహ్నం మళ్లీ రెసిడెంటుతో మాటలాడారు. ఈవాళ రాత్రి రాజాగారున్నూ రాణీగారున్నూ లూకీఎక్స్‌ప్రెసులో ఢెంకనలు వెళ్లారు. ఈవాళ మధ్యాహ్నం మా విలేఖరి వారిని దర్శించగా వారిలాగ చెప్పారు.

"నేను రాజ్యాధిపత్యం వహించిన తరువాత ప్రజలకు చాలా సౌకర్యాలను కలిగించాను. తూర్పు సంస్థానాలన్నిటిలోను మాసంస్థానంలో శిస్తురేటు చాలా తక్కువ. నేను ప్రజలతో కలసి మెలసి వున్నంత హెచ్చుగా తూర్పు సంస్థానాధిపతులలో మరెవరూకూడా వుండడంలేదు. నేను గ్రామాలకు వెళ్లాను. ప్రజలతో ఆడుకున్నాను. పోర్టు ఉద్యమం మొదలైన ఆరోగ్యకరములైన ఉద్యమాలను ప్రజలలో యేర్పరిచాను. నేను తరుచుగా గ్రామాలలో సంచారం చేస్తూనే వుంటాను. ఇపుడు ప్రతిహాలాందోళనం చేస్తున్నవారిలో మిక్కిలి హెచ్చుమంది పనిలోనుండి తొలగించబడ్డ పోలీసువారు, సిసు యెగగొట్టినవారు మొదలయినవారే. వారు వృద్ధులూ ధనవంతులూ, మొదలయినవా రెవరూ యీఉద్యమంతో సంబంధం కలిగివు కోవటంలేదు. ఇది శుభసూచకే. పన్నులు యేప్రాంతాలలో హెచ్చుగా వున్నాయో తెలుసుకొని వాటిని తగ్గించడానికి బీహారు ఒరిస్సాలో వెనుక జిల్లాకలెక్టరుగా పనిచేసిన ఒక ఐ.సి.ఎస్. ఉద్యోగిని నేనిపుడు నియమించాను. ఈ అల్లరులవల్ల ప్రజలలో కొంతమంది చనిపోయినందుకు నేను చాలా విచారిస్తున్నాను. వారి కుటుంబాలకు సానుభూతిని తెలుపుతున్నాను. ఈవిధంగా చనిపోయినవారి సంఖ్యను తెలిసికోవలసిందని జిల్లా మేజస్ట్రేటుకు వ్రాశాను." అని రాజాగారు చెప్పారు. (అ. ప్రె.)

కాంగ్రెసువారిమీద కేసు కొట్టివేయుట

జలందరు, అక్టోబరు 26:—

బంగాలో 2-6-38 వ తేదీ రాత్రి అర్జునదేవు కపూరు శవరాజ్‌కపూర్ విష్ణుదత్త అనే పేర్లుగల కాంగ్రెసు వర్కరులు ముగ్గురున్నూ అచ్చటి పోలీసు జమాదారు అమంతాలీని కొట్టారని పోలీసువారు కేసు చేశారు. బంగా మేజస్ట్రేటు అర్జునునకు 18 నెలలున్నూ తక్కినవారి కిద్దరికిన్నీ చెరి 12 నెలలున్నూ కఠినశిక్షవేశారు. వారు జలందరు జిల్లా జడ్జికోర్టులో అపీలు చేశారు. అతడు ముగ్గురిని కూడా విడుదలచేశాడు శిక్ష రద్దుచేశాడు.

(అ. ప్రె.)

పండిత జవహరలాలుగారి రాక

అలహాబాదు, అక్టోబరు 26:—

పండిత జవహరలాలుగారి సంచారకార్యక్రమం యీప్రకారంగా జరుగుతుంది.

అక్టోబరు 25-26 ప్యారిసునగరం, ఫ్రాన్సుదేశం.

27-31 దక్షిణఫ్రాన్సు.

నవంబరు 1 మార్సెల్సునుంచి ఖటీవుయిస్కుయిలు స్టీమరులో బయలుదేరడం.

6 అలెగ్జాండ్రియా చేరడం.

6-8 కైయిరోనిమహానంలో.

నవంబరు 9 పోర్టుసెయిదునుంచి బయలుదేరడం

" 13 ఇండియా చేరడం.

" 17 బొంబాయి చేరడం.

ఈరీతిగా జరుగుతుందని జవహరలాలుగారి కార్యదర్శి ఉపాధ్యాయగారు చెప్పారు.

[యు. ప్రె.]

సింధులోనికి దొంగతనముగా వస్తువులు తెచ్చుట

సింధు ప్రభుత్వమువారి చర్య

కరాచీ, అక్టోబరు 26:—

పన్ను విధించదగిన వస్తువులను దొంగతనముగా సింధులోనికి తెచ్చుచున్నారు. ఈదొంగతనములను కనిపెట్టి కఠినచర్య గైకొనుటకు సింధు ప్రభుత్వమువారు తగినచర్య గైకొనుచున్నారు. పరిసర సంస్థానములనుండి, సముద్రయుమీదతెచ్చు వస్తువులను కనిపెట్టుటకు శీఘ్రగాములను పడవలు నియమింపబడును. అవసరమైనచోటనానుములు గూడ ఉపయోగింపబడును. ఇందుకై ఒక స్పెషల్ ఆఫీసరుగూడనియమింపబడియున్నాడు.

(అ. ప్రె)

సుభాషచంద్రబోసుగారు ఆసాము ప్రయాణం

కలకత్తా, అక్టోబరు 26:—

ఆసాములో కాంగ్రెసువారి మంత్రివర్గాన్ని యేర్పరచిన తరువాత అచ్చటి రాజకీయపరిస్థితులను తెలుసుకొనేందుకు సుభాషచంద్రబోసుగారు యీవాళ మధ్యాహ్నం షిల్లాంగు వెళ్లారు. 28 వ తేదీనే బోసుగారు వెళ్లదలంచారు గాని ఆసాము ప్రధానమంత్రి తంతివార్తను పంపినందున యీవాళదాకా ఆగారు. ఈనెల 31 వ తేదీ నాటికి మళ్లీ కలకత్తావస్తారు. చాలామంది రైలుస్టేషనుకువెళ్లి సాగనంపారు. (అ. ప్రె.)

దర్భాంగాజిల్లా ఖైదీలకు చదువు

దర్భంగా, అక్టోబరు 28:—

"1949 జనవరినెల మొదటితేదీనాటికి దర్భంగాజిల్లాలో యే ఖైదులోను చదువురాని ఖైదీ ఒక్కడుకూడా వుండకూడదని జిల్లాకలెక్టరు కే. పి. సింహగారు నిశ్చయించి అందులకు వకకార్యక్రమాన్ని నిర్ణయించారు. జిల్లాపోర్టుమాస్టరు కళ్యాణ్ప్రసాదుసింహగారి నాయకత్వంక్రింద కొంతమంది యువకులను వకవరంగా యేర్పరిచారు. వీరు ప్రతిజయిలుకూ వెళ్లి ప్రతిరోజూనా మూడుగంటలసేపు ఖయిదీలకు చదువు చెపుతారు. వారికి మతము నీతిమొదలైనవాటినిగురించి ఉపన్యాసాలు యిస్తారు. ఈయేర్పాటు నెలరోజుల నుంచి నడిజరుగుతున్నది. ఖయిదీలు చాలాఆసక్తితో చదువు నేర్చుకుంటున్నారు. (అ. ప్రె.)

హెూరుబెలిషా విధానఫలితం

సైన్యంలో తరగతివిభేదాలెక్కువగుట

ఇండియాప్రభుత్వంవారి క్రొత్తనిర్ణయం

(ప్రత్యేకవిలేఖరి)

క్రొత్తఢిల్లీ, అక్టోబరు 26:—

హెూరుబెలిషావిధాన ప్రకారం ఇండియాలో ఉన్న బ్రిటిషు సర్వీసు ఆంగ్ల సైనికాధికారులకు హెచ్చుజీతాలిచ్చారు. ఇండియా సైన్యానికి సంబంధించిన యూనిట్లకు ఆధిపత్యం వహిస్తున్న ఆంగ్లసైనికాధికారులకుగూడా పైనిధంగా జీతం హెచ్చించాలని ఇండియా ప్రభుత్వంవా రనుకున్నారుగాని బ్బు లేకపోవటంవల్ల ఆ ప్రయత్నం ప్రస్తుతం నిలిపివేయవలసివచ్చింది. కాని బ్రిటిషుసర్వీసు ఆంగ్ల సైనికాధికారుల కిస్తున్న హోదా-అభివృద్ధి-అవకాశం ఇండియాసైన్యానికి సంబంధించిన ఆంగ్లసైనికాధికారులకు త్వరలో ప్రసాదించడానికి ఇండియా ప్రభుత్వంవారు నిశ్చయించుకున్నారు. ఇప్పటివలె కాకపైను అవడానికి 9ఏళ్లవ్యవధి అవసరముండదు. 8ఏళ్లు వ్యవధి చాలుతుంది, అట్లాగే మేజరు అవడానికి 18 ఏండ్లు కాకుండా ఉండనక్కర లేదు. 17 ఏండ్లుచాలు.

తరగతి భేదాలు

హెూరు బెలిషావిధాన ప్రకారం 8 తరగతుల సైనికాధికారు లిండియాలో ఏర్పడుతున్నారు. బ్రిటిషుసర్వీసు ఆంగ్లసైనికాధికారు లత్యున్నత శ్రేణికి చెందినవారు. ఎందుకంటే హెూరుబెలిషా విధానప్రకారం జీతం హెచ్చింది. ఇండియా సైన్యానికి సంబంధించిన ఆంగ్లసైనికాధికారులు. వీరిజీతంపైన చెప్పిన కారణం హెచ్చలేదు. దేశీయానులో ఉత్తీర్ణులై సైనికాధికారు లవుతున్న భారతీయులు వీరికన్న అధోగతి వీరిజీతం ఇంకా తక్కువ. భారతీయ సైనికాధికారులకన్న జెనుక ఆంగ్లసైనికాధికారు లెక్కువగా ఉండేవారు. ఇప్పుడు వీరికన్న రెండుతరగతుల వా రెక్కువగా ఉంటారు. మూడుతరగతు లేర్పడ్డాయి.

అండను వ్యాఖ్యలు

ఇండియాసైన్యంలోని భారతీయసైనికాధికారుల స్థితి చాల అధ్వాన్నంగా ఉండటంవలననే సైన్యంలో కుక్కవకాలం ఉండటం లేదని లండనులో ఒక మిలిటరీపత్రిక పరిహాసపడు నున్నది. జీతపు హెచ్చింపువల్ల ఆంగ్లసైనికాధికారులు ఇండియాలో పనిచెయ్యడాని కెక్కువయిష్టంకలుగదనీ, భారతీయ సైనికాధికారుల అసంతృప్తి తీవ్రమవటమాత్రమే సంభవిస్తుందనీ, ఆంగ్లసైనికాధికారులు ఇండియాలో స్థిరంగా పనిచెయ్యాలంటే వారికి తమఅవసరాలు ఖర్చులు తగ్గించుకొని దేశపరిస్థితుల కనుకూలంగా జీవితంగడపటమే ముఖ్యంగా నేర్పాలని ఆస్ట్రికా హెూరుబెలిషావిధానం ప్రకారము చేసినజీతపు హెచ్చింపుల కసమ్మతి తెలుపుతున్నది. బ్రిటిషు సర్వీసు సైనికాధికార పదవులలోనూడవనుకు ప్రత్యేకించడాన్ని ఖండిస్తూ ఇంగ్లండుసైన్యంలో ఇక దేశీయసైన్యంలో పనిచేసినవారికి అధికారపదవు లెక్కువ కియ్యటం లేదని ప్రకటిస్తున్నది. ఇచ్చిపుచ్చుకోటం ఉండవద్దా అంటున్నది.

సరిహద్దురాష్ట్ర సమస్యలు

అహింసతోనే పరిష్కరింపవచ్చు

నన్నే ఆఫ్రిడీలదగ్గరకు పోనిస్తేనా—

గాంధిమహాత్ముడు బన్నూలో నుపన్యసించుట

బన్నూ, అక్టోబరు 27. —

నిన్నిరాత్రి బన్నుపట్టణ కాంగ్రెసు సమావేశాధ్యక్షుడు ఖానుమఖసుదు జానుఖానుగారి అధ్యక్షతక్రింద యిక్కడ బహిరంగసభ జరిగింది. అనేకవేలమంది వచ్చారు. ఆసభలో మహాత్ముడు ఉపన్యసించాడు. జనసమ్మర్దముచాలా హెచ్చుడం కోడ్డుమీద బట్లరుడవడానికి కూడా వీలులేకపోయింది. బన్నూజిల్లా ప్రజలున్ను చాందనీ చౌకు సేవాసమితివారున్ను విడివిడిగా సన్మానపత్రాలను సమర్పించారు. ఆఫ్రిడీజాతులవారు బన్నూపట్టణంపైని తరుచుగా దాడులుసలుపుతున్నారు. ఈ అనర్థకం కలుగకుండా చెయ్యవలెనని పట్టణవాసులు విన్నవించారు. మహాత్ముడు అయిదునిముషాలసేపు సభలో మాట్లాడాడు. దూరంగా వున్నవారికి మహాత్ముని మాటలు వినబడనందున వారు గుండుకు తోసుకొచ్చారు. అందువల్ల గందరగోళం జరిగింది. ఆడవాళ్లు ఖంగారుపడి దిక్కు తెలియకుండా పారిపోసాగారు. అంతలో రెండువర్గులు శాంతిని నెలకొల్పారు. అహింసాసిద్ధాంతాన్ని ప్రజలందరు అనుసరిస్తే దాడులు మొదలైన యిబ్బందులన్నీ తొలగుతాయని మహాత్ముడన్నాడు.

[అ. ప్రె.]

"నేను కొన్ని నెలలనుంచి మౌనవ్రతం పూనడంవల్ల నాకు చాలాలాభం కలిగింది. మౌనవ్రతంలో వున్నపుడే పని చాలాబాగా జరుగుతుంది. సరిహద్దురాష్ట్రానికి వక్కపైపున ఆఫ్రిడీజాతులు వున్నారు. వీరు పట్టణాలమీదా గ్రామాలమీదా పడి దోచుకోవడమే వీరికి వృత్తిగా వుంటుంది. వీరు ధనాశవల్లనే దోపిడులు చేస్తున్నారుగాని మతదురభిమానంవల్ల చెయ్యడం లేదని నేను తలుస్తున్నాను. వీరు చాలామంది స్త్రీలను పురుషులను ఎత్తుకొని పోతున్నారు. ఇందుకు నేను చాలా విచారిస్తున్నాను. వారి నందరిని వారు మళ్లీ పంపివెయ్యాలని నేను కోరుతున్నాను. నాకు దివ్యశక్తులు వుండివుంటె నే నాలాగు చేయగలను. కాని నేను కూడా వకసామాన్య మనుష్యుడనే. నావద్ద దివ్యశక్తు లేవీలేవు. ఈ విషయంలో దొరతనంవారు కూడా యెక్కువ సహాయం చెయ్యలేరు. కాంగ్రెసు దొరతనాలవారు ప్రజలకు చాలా సదుపాయాలను చెయ్యాలనుకోరుతున్నారుగాని వారి కోరికలలో కొన్ని జరుగుతున్నాయెగాని అన్నీ జరగడంలేదు. ఈ రాష్ట్రములో కాంగ్రెసు ప్రభుత్వం యేర్పడ్డ తరువాత యీ దోపిడులు మొదలైన దౌర్జన్యాలు చాలా అధికమయినట్లుకూడా కనబడుతోంది. వీటిని నిరోధించడానికి కాంగ్రెసు ప్రభుత్వానికి శక్తిలేకపోతే వారు రాజీనామా నియ్యాలి. అలాచెయ్యకపోతే కాంగ్రెసు ప్రతిష్ఠ అంతా నశించిపోతుంది. ప్రధానమంత్రి డాక్టరు ఖాన్‌సాహెబుగారు మీరేవరనుకు. అతడే యిటుపైని కూడా ప్రధానమంత్రిగా వుండాలని మీరు కోరుతారా? లేక కాంగ్రెసుతో సంబంధంలేని వారు మంత్రివర్గాన్ని యేర్పరచాలని కోరుతారా? మీరేలాగు నిర్ణయిస్తే ఆ లాగు ఖాన్‌సాహెబుగారు చేస్తారు. తమ ప్రాణాలను కాపాడుకొనేందుకు ఈరాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి వెళ్లిపోమంటారా? అని కొందరు నన్నడిగారు. ప్రజల ప్రాణాలను కాపాడడానికి మరొకమార్గమేదీ లేకపోతే వారి రాష్ట్రాన్ని వదలిపోవలసిందే.

"సరిహద్దు నేరాలచట్టంలో సవరణలను చెయ్యక పూర్వం యీరాష్ట్రంలోవుండే ముస్లిములు ఆఫ్రిడీలదాడులనుంచి ప్రజలను కాపాడుతూవుండేవారు. ఆచట్టంలో కొన్ని శిక్షలను రద్దుచేసినతరువాత వారు సహాయం చెయ్యడం మానేశారు." అని కొందరు నాతో చెప్పారు. అదినిజమే అయివుండవచ్చును. కాని సాయుధులైన ముస్లిములు తమ్ముకాపాడవలెనని యితర మతాలవారు కోరేయెడల కొంతకాలమయితరువాత ముస్లిములకు పూర్తిగా లొంగిపోవలసివస్తుందనేవిషయం నేను వారికి జ్ఞాపకం చేస్తున్నాను.

అహింసకు ఆఫ్రిడీలుకూడా లొంగిపోతారని నాకుగట్టినమ్మకంవుంది. నన్నిక్కడికి వెళ్లనిస్తే నేను వారితో కలసిమెలసి. వుండి వారిని మంచిదారికి తీసికోరాగలననేఆశ నాకువుంది గాని అధికారులు యిప్పుడు నన్నిక్కడికి పోనియ్యరనే సంగతి మీకందరికీ తెలిసివుంది.

ఈవాళ మధ్యాహ్నం వకీలు చాలామంది నాదగ్గిరికివచ్చారు. లోకంలో మామూలుగా అందరి మనుష్యులస్వభావం యేలాటిదో వారి స్వభావం అలాటిదే. కాని విద్యూరమయిందికాదనే నాకుతోచింది. వారికి లంచమిచ్చి రక్షణను పొందడం యిచ్చేవారికిన్నీ పుచ్చుకునేవారికిన్నీ కూడా చాలాహానికరమే.

వారికిప్పుడు జీవనాధారంలేదు. అందువల్లనే నాకీలాగు దోపిడులను చేస్తున్నారు. వారిదుస్థితిని తొలగించాలి. వారికి గృహసౌకర్యములను చేస్తేంచాలి. అపుడు వారికి జీవనాధారంలభిస్తుంది. వారు దోపిడులను మానేస్తారు. దీన్నిగురించి నేను రెండు పర్యటనంవారితో సంభాషిస్తున్నాను. నాయేర్పాటు నెరవేరినట్లయితే ఈ సమస్య పూర్తిగా అంతరించిపోతుంది; అని మహాత్ముడు ఉపన్యసించాడు. [అ. ప్రె.]

తిరువాన్కూరులో రాజకీయఖైదీల విడుదల

గాంధిమహాత్ముడు మహారాజుగారిని అభినందించడం

బన్నూ, అక్టోబరు 26 —

"తిరువాన్కూరు మహారాజుగారు పుట్టిందినం నేడు శాసనోల్లంఘన ఖయిదీలనందరిని వదిలేసినందుకు మహారాజుగారినిన్నీ మహారాణీ గారినిన్నీ దివానుగారినిన్నీ నేను అభినందిస్తున్నాను.

రెండుసంఘాలను యేర్పరచాలి

ఈ సంస్థానంలో శాశ్వతంగా శాంతియేర్పడడానికి మహారాజుగారు రెండు సంఘాలను యేర్పరచాలి. ఇదివరకు జరిగిన చర్యలనుసరించి వక సంఘంవారున్నూ బాధ్యతాయుత పరిపాలనాన్ని యేర్పరచడాన్ని గురించి రెండోసంఘంవారున్నూ చారణ చెయ్యాలి. మహారాజుగారి పరిపాలనకు లోబడే బాధ్యతాయుత పరిపాలనాన్నే యేర్పరచాలి.

కాంగ్రెసువారు దివానుమీద మోపిన నిందు నన్నిటినీ వదలుకోవాలని నేనిదివరకే సలహాయిచ్చాను. ఆసంగతినే నేను మళ్లీచ్చాస్తున్నాను. వారు వదులుకొన్నంతకూ త్రాన అవన్నీ అసత్యాలని అధికారులు తలచుగు బాధ్యతాయుత పరిపాలనాన్ని వీరు కోరుకున్నారుగనక యీనిందలను వదులుకోవాలి అని నొప్పినిషయం. దానికుందర యీనిందలు చాలా అల్పమైనవిషయం అనిమహాత్ముడు ప్రకటించాడు

లాహెూరులో ఒకరోజు ఆగాలని మహాత్మునికోరుట

లాహెూరు, అక్టోబరు 26 —

గాంధిమహాత్ముడు సరిహద్దు రాష్ట్రంనుంచి వార్ధా వెళ్ళేటప్పుడు ఒకరోజు లాహెూరులో ఆగాలి- అని మహాత్ముని కోరడానికి కొంతమంది ప్రతినిధులను పెషావరు పంపడానికి లాహెూరు నగరకాంగ్రెసుకార్యసంఘంవారునిశ్చయించారు

నగరకాంగ్రెసు సంఘాధ్యక్షుడు లాలా కేదారనాథు సెహగలుగారున్నూ, షేకు సిరాజుద్దీను ప్రధానగారున్నూ త్వరలోనే ఇందునిమిత్తం పెషావరు వెళతారు. మహాత్ముడు లాహెూరులో కనీసము ఒక్కరోజు వున్నా కాంగ్రెసువారిలో సామరస్యం అధికమవుతుందని చాలమంది నమ్ముతున్నారు. (అ. ప్రె)

మహారాష్ట్రుల ధైర్యసాహసములు

బొంబాయి గవర్నరు ప్రశంస

ప్రజాప్రతినిధి ప్రభుత్వమువై ధర్మోపన్యాసము

సతారా, అక్టోబరు 26 —

'అన్ని రాజ్యాంగ విధానములకంటె ప్రజాప్రతినిధి ప్ర

ఆంధ్రపత్రిక

1938-వ సం॥ అక్టోబరు నెల 27-వ తేది
గురువారము

విద్యుచ్ఛక్తి-ఆంధ్రదేశము

1937-38 సంవత్సరములో విద్యుచ్ఛక్తి పాలనాశాఖ నివేదికముపై ప్రభుత్వమువారు ఉత్తరువుల జేయుచు యీ రాజధానిలో విద్యుచ్ఛక్తి దనదినాభివృద్ధి గాంచుచున్నందుకు సంతోషము తెలిపిరి. నిజముగా నిది సంతోషింపదగిన విషయమే. ఇదివరలో శ్రీ సర్ కే. వి. రెడ్డినాయుడుగారు ప్రభుత్వ సభ్యుడుగ నున్నపుడు రాష్ట్రమంతటను ప్రతి గ్రామమును విద్యుత్సౌకర్యములను బొందవలెనని తమ యాశయముగ ప్రకటించియుండిరి. ఎలెక్ట్రిసిటీ బోర్డును నియమింపవలెనను ప్రయత్నములును అప్పుడు జరిగియుండెను. ప్రత్యేకముగ నా విషయము నాలోచించుటకొక కమిటీ నియమింపబడెను. ఆ కమిటీవారు వెంటనే కాకుండ మున్ముందు అట్టిబోర్డు యేర్పడుట అవసరమని తెల్పిరి. "పర్యాయతీ అనుభవము వల్లను శాఖాపాలనము వల్లను అట్టిబోర్డు యేర్పడి పాలనము నదపులో నుంచుట అవసరమను నమ్మకమేర్పడినది. తత్సంబంధమైన సూచనలు మున్ముందు చేయబడును." అని యీనివేదికయందు తెలుపబడినది. ఆబోర్డు యేర్పడినపుడే విద్యుచ్ఛక్తి రాష్ట్రమంతటను తక్కువ రేటుకు అందుబాటులో నుండుటకు వీలుకాగలదు. రాష్ట్రీయప్రభుత్వమునకును యీశాఖ వలన తగినంత ఆదాయము చేకూరగలదు. ఈ విషయమునే సూచనలు త్వరలో జేయబడుననియు వానినిగూర్చి ప్రభుత్వమువారును వెంటనే ఆలోచించి యొక నిర్ణయమునకు వచ్చెదరనియు నమ్మెదము.

ఈ రాష్ట్రమున ప్రభుత్వమువారు ప్రధానముగ హైడ్రో ఎలెక్ట్రిసిటీ అభివృద్ధికై ధనమును వినియోగించుచుండిరి. అందు ప్రధానమైనవి పైకారా స్కీము, మెట్టూరు హైడ్రో ఎలెక్ట్రికు స్కీము. మూడవదిపాపనాశనం హైడ్రో ఎలెక్ట్రికు స్కీము 1938 మార్చిలో అంగీకరింపబడినది. దానితో మద్రాసు ఎలెక్ట్రికలు గ్రిడ్ పూర్తియగునని ప్రభుత్వమువారు తలంచుచున్నారు. కాని ఆంధ్రమండలములవారు తమ మండలముల విషయమున నెట్టిశ్రద్ధ వహింపబడుచున్నదని ఆలోచించుకొన్నపుడు యేమియును గాన్పించదు. విశాఖపట్నం, బెజవాడ ధర్మలు స్టేషన్లను పూర్తిచేసి ఆచరణలో బెట్టుటయు, కాకినాడ సెంట్రలుస్టేషను నిర్మాణమును రాయలసీమలో మరియొక పాతాళ బావిని దీసి రెవిన్యూశాఖ కొప్పజెప్పుటయు మాత్రము 1938-39 కార్యవిధానమునగలవు. ఇదివరలో కడపవద్ద అంబవరములో నొక పాతాళ బావినితీసి యిచ్చిరి. నీడెడు డిస్ట్రిక్టును గురించి యీ నివేదికలో నీ క్రిందివాక్యములు కలవు.

"పారిశ్రామిక కార్యములను ముందుకి పనిచేయువారు లేకపోవుటవల్లను, దారిద్ర్య మెక్కువగ నుండుట వల్లను ఆంధ్రమండలములందువలె ఇచట పెద్ద సెంట్రలుస్టేషన్లనునిర్మించుట ఆర్థికముగ నేమాత్రమును సుకరముకాదు. తాడిపత్రి, నంబ్యాలపట్టణములను మాత్రము విద్యున్మయము జేయుటకై స్కీములను ప్రభుత్వాంగీకారమునకు బంపియుంటిమి." అని కలదు. ఈ నివేదిక కర్తకు నీడెడు డిస్ట్రిక్టునకూడ ఆంధ్రమండలములని తెలియదు కాబోలును. ఆయన ఉద్దేశము ఉత్తరాంధ్రమండలము లని కావచ్చును. ఆ విధముగ నివేదికను సవరించెదరు గాక! ఉత్తరాంధ్ర మండలముల విషయమున మాత్రము యీ శాఖవారు చేయుచున్న ఘనకార్యమేమి యని యడిగెదము. ఏ జెన్సీ ప్రదేశములలో నీటినుండి విద్యుచ్ఛక్తిని పుట్టించుటకు దగిన అవకాశములు కలవని చెప్పుచున్నారు. కాని పారిశ్రామికాభివృద్ధికి త్వరలో తక్కువ రేటుకు విద్యుచ్ఛక్తిని సప్లైచేయవలసిన అవసరమున్నందువలన యీ హైడ్రో ఎలెక్ట్రికుస్కీముకు తగిన యేర్పాటులను జేయుట ఆర్థికముగ దగినపనికాదని విశాఖపట్నం, బెజవాడ ధర్మల్ స్టేషన్ల పనిమాచుచున్నటుల నివేదికయందు తెలుపబడినది. కొంతకాలమునకు విద్యుచ్ఛక్తి ఉపయోగము కూడ యెక్కువగ కావలెనని కోరిక యేర్పడినమీదట నీటినుండి విద్యుచ్ఛక్తిని తయారుచేయు నాలోచనలు చేయబడునని మాత్రము చెప్పుచున్నారు. అందు చేతనే గతవత్సరాంతమునకే పరిశీలన పూర్తియైనను లమ్మసింగి హైడ్రో ఎలెక్ట్రికు స్కీముమాట ఆపియుంచిరి కాబోలును. కాని యిపుడు ప్రారంభించిన ధర్మలు స్టేషన్లు పూర్తి కాగానే దీనిని ప్రారంభించెదరనియు, పశ్చిమాంధ్రమండలములందు గల మహానందిజలాశయమునుండియు హైడ్రో ఎలెక్ట్రికుస్కీము యెంతవరకు సాధ్యమగునో గూడ ఆలోచించెదరనియు నమ్ముచున్నాము. ఈ రెండు స్కీములును పూర్తియైనయెడల ఆంధ్రమండలములలో ప్రతిగ్రామమునందును విద్యుచ్ఛక్తి ప్రసార మేర్పడగల దనుటకు సందియము లేదు.

విద్యుచ్ఛక్తి యెక్కువగ అభివృద్ధి కావలెనన్న ప్రచారముకావలెనని నివేదికయందు తెలుపబడినది. "ఈ శాఖ ప్రచారము విషయమున నెక్కువ శ్రద్ధ వహింపవలసిన సమయము వచ్చినది. వాణిజ్య మార్గముల నక్కరకువచ్చు విధానమును గూడ అనుసరింపవలెను .....గ్రామములందు యెక్కువ ప్రచారము కావలెను. ప్రదర్శనములను జూపవలెను. విద్యుచ్ఛక్తినిగూర్చి సినీమా ఉపన్యాసములు జరుగవలెను. కరపత్రములను కుడ్యప్రకటనలను సిద్ధముచేయవలెను. 1939 లో కోయంబుత్తూరులో విద్యుత్ప్రదర్శనము జరుపుట కేర్పాట్లు జరుగుచున్నవి" అని ఆనివేదికయందు కలదు. 1931-32 లో ప్రచార పత్రములను ఒక్క ఇంగ్లీషులోను తమిళములోను ప్రచురించినటుల గాక తెలుగులోను యితర దేశభాషలందును ప్రచురించి ప్రతి గ్రామమును విద్యుత్సౌకర్యములను బడయుటకు దగిన ప్రోత్సాహము కలుగునటుల జేయగోరెదము.

ఈ శాఖయం దుద్యోగముల మాట గూడ ఒకింత ఆలోచించవలసియున్నది నివేదికయందే యెవరెవరిని పైకి తీసుకొన్నదియు కొత్తగా యే యే శాఖయందు నియమించినదియుగలదు. ఇందు ఆంధ్రులు యే యిద్దరు ముగ్గురో తప్ప లేరు అర్హులైన ఆంధ్రులు తక్కువేమో తెలియదు. అయినను యీ శాఖ అభివృద్ధిలో నున్నందువలన ఆంధ్రులెక్కువమంది ఎలెక్ట్రికలు ఇంజనీరింగు కోర్సు తీసుకొని చదివెదరని నమ్మెదము. మండలములుబట్టి విభజన జరిగినను గిండి ఇంజనీరింగు కాలేజిలో సగము స్థానములు ఆంధ్రులకే లభింపవలెను. ఆంధ్రులెక్కువమంది యీ విద్య నేర్చుకొనుటకు ముందుకు వచ్చెదరనియు వారికి కళాశాలయందు వసతియెక్కువ చేయబడుననియు విశ్వసించుచున్నాము.

"ప్రోగ్రెసివు రైటర్లు"

పశ్చిమగోదావరిజిల్లా కేశవరంలో నిన్న "ప్రోగ్రెసివు రైటర్ల"సభ జరిగినది. ఇంగ్లీషు రాకవారంతా యీ మాట విన్నప్పుడు యి దేమి సభో అని ఆశ్చర్యపడటం సహజం. ఈ సభకు యింగ్లీషు వచ్చి తెలుగులో వ్రాస్తున్నవారే యెక్కువమంది హాజరై ఉండవలెను. ఈ కాలంలో వారే "ప్రోగ్రెసివు రైటర్లు." లేకుంటే యీ సభకు ఆపేరు పెట్టి ఉండరు. ఈసభకు అధ్యక్షతవహించిన శ్రీ గరిమెళ్ల సత్యనారాయణగారు "ఈపదమును మనంతర్జుమా చేస్తే "పురోభివృద్ధిలేఖకులు" అని మనము పిలువవలెననిరి. ఈ అవస్థయెందుకు పట్టినదా అని విచారమగుచున్నది. మనలేఖకులు కావ్యప్రయోజనముల నెరిగియున్నవారైనపుడు, విశ్వశ్రేయమును ప్రధానముగ నెంచియే కావ్యమును రచించునపుడు ప్రతిలేఖకుడును పురోభివృద్ధినే సర్వవిధములను గోరును. మేము ఇంగ్లీషులో నుంచి మాటలను దీసుకొనరాదనను. మనభాషను తరచిచూచి అందు పదజాలము మృగ్యమైనయెడల మరియొక భాషలోనికి జొరవచ్చును. పురోభివృద్ధిలేఖక మహాసభయే అనవచ్చునుగదా? ప్రోగ్రెసివు రైటర్లసభ యనుటయేల? ఈ భావదాస్యమును, భాషాశూన్యత్వాపాదనమును మనము పోగొట్టుకొన ప్రయత్నించినపుడే పురోభివృద్ధి కలుగునని మా నమ్మకము.

ఈ సభను ప్రారంభించిన గౌ॥సుబ్బరాయగారును, ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీ శనివారపు సుబ్బారావుగారును, అధ్యక్షులగు శ్రీ గరిమెళ్ల సత్యనారాయణగారును పురోభివృద్ధి లేఖకులన నెవరో అట్టిలేఖన మెట్టిదో వివరించిరి. పద్యములలో కాకుండ గద్యంలో అందరకును దెలియునటుల వాడుకభాషలో వ్రాయుటయు గ్రామ్యగ్రాంథిక వివాదములు లేకుండుటయు భాషాభివృద్ధికిని దేశాభివృద్ధికిని ముఖ్యమని విద్యాశాఖ మంత్రి చెప్పిన యంశము చాల ముఖ్యమైనది. విశ్వవిద్యాలయములందు విద్యార్థులు పరీక్షలలో గ్రాంథికభాషనే యుపయోగింపవలెనను నిర్బంధమును వీరు తీసివేయించగల్గినయెడల నీసంస్కరణము త్వరలో రాగలదు. ఆ విషయమై వారు ముందు శ్రద్ధ వహింపవలెనని కోరెదము.

"పురోభివృద్ధిలేఖకులు రసమును కళలను ప్రజాసేవకు విజ్ఞానమునకు, దేశపురోభివృద్ధికి వినియోగపరచుటకై తయారై యున్నారు." అని అధ్యక్షసూచన. సాహిత్యసేవకుల లక్షణమును గూడ దెల్పి ఉభయులకును గల భేదమును కొంతవరకు వారు జూపిరి. ఈ భేదము యెందుకో దెలియుట లేదు. సాహిత్యమునందును క్రొత్త పోకడలు గాన్పించుచున్నవి. అందును పురోభివృద్ధినే గనుచున్నాము. అదియు దేశపురోభివృద్ధికి దోడ్పడగలదు. జాతీయ గీతములు, దైతుగీతములు సాత్యమునకును సేవచేయుచున్నవి. దేశసేవచేయుచున్నవి. అయినను అట్టి గీతములు నాటకములు ప్రజలలో నభివృద్ధినికలుగజేయవను నుద్దేశముతో కాబోలును ప్రభుత్వమువారు నిషేధించుచున్నారు. అట్టియెడ యీ సభలో కోరిన అభివృద్ధి జరుగుట యెట్లు? ప్రజలలో విజ్ఞానోత్తేజము గలుగజేయుటకు సాహిత్య, ఆర్థిక, రాజకీయ గ్రంథములు అవసరములు. వానిని ప్రచురించి విజ్ఞానమునుప్రసరింపజేయుటకే శ్రీ శనివారపు సుబ్బారావుగారు గ్రంథములను వ్రాయించి ప్రచురించుచుండిరి. వానిని స్థానికసంస్థలును ప్రభుత్వమును ప్రోత్సహించినపుడే వయోజనవిద్యకును దగినంత అవకాశముండగలదు. దేశీయమహాసభ దేశమున గలుగజేసిన జాతీయోత్తేజమే నేటి గ్రంథములందును ప్రతిఫలించుచున్నది. దానిని కాంగ్రెసుప్రభుత్వములు హర్షింపవలెను. అప్పుడే యీ పురోభివృద్ధిలేఖకుల ప్రయోజనమును సంఘము తెలుసుకొనగలదు.

ప్రజలెంతదరిద్రులో ప్రభుత్వంకూడా అంతదరిద్రమైనదే!

ప్రభుత్వానికి ధనములను సంపూర్ణాధికారాలులేవు

పచ్చపెట్టెలోవోట్లు వేసినంతమాత్రాన మీబాధ్యత అంతమొందలేదు

కాంగ్రెసుబలం వృద్ధిచేయుటకు కంకణంకట్టుకోవలెను

మద్యపాననిషేధముగురించి అనంతపురంప్రజల ఉత్సాహము-

గౌ॥ మంత్రిగారి ప్రశంస

అనంతపురమండల ప్రజలకు గౌ॥ గోపాలరెడ్డిగారి ఉద్బోధన.

మడకశిర

(స్వకీయవిలేఖరి)

మడకశిర, అక్టోబరు 26:—

గౌ॥ బి. గోపాలరెడ్డిగారు, శ్రీ కల్లూరు సుబ్బారావుగారు యం. యల్. ఎ. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘము కార్యదర్శి శ్రీ యన్. సంజీవరెడ్డిగారు, శ్రీ ఆర్. వెంకటప్పనాయుడు యం. యల్. ఎ గారు శ్రీ డి. కదిరప్ప, యం. యల్. ఎ గారు వీరలు 24-10-38 తేది మధ్యాహ్నం 3-15 ఘంటలకు మోటారులో మడకశిరాకు విచ్చేసిరి.

ప్రజలకోరికపై శ్రీ మంత్రిగారు కాలినడకతో సభాస్థలమునకు నడచివచ్చిరి.

తాలూకా కాంగ్రెసు సంఘమువారు మడకశిరా ముసాఫర్ బంగళాలో అల్పాహారవిందు నేర్పాటు చేసియుండిరి.

శ్రీ మంత్రిగారు అల్పాహారవిందు ముగించుకొని సభాస్థలమునకు వచ్చిరి. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు తాలూకాప్రజలతరపున వినతిపత్రమును చదివిరి.

మడకశిరాప్రజలతరపునను, మడకశిరాపంచాయితీబోర్డు తరపునను వినతిపత్రములు సమర్పింపబడెను.

రైతులు చాలమంది అర్జీలను యిచ్చుకొనిరి.

విజ్ఞప్తులకు మంత్రిగారి ప్రత్యుత్తరము

మంత్రిగారు వినతిపత్రములను, అర్జీలను అందుకొని కాంగ్రెసుసంస్థకును, కాంగ్రెసుమంత్రివర్గమువారికిని ప్రజలు తెగురీతి బలము చేకూర్చవలసినదనియు మంత్రివర్గమువారు ద్రవ్యాభావమువల్లనే గాని, ప్రజలు కోరు కోర్కెలను తీర్చకుండుటకు వేరు కారణములేదనియు, మంత్రివర్గమువారు సాధ్యమైనంతవరకు రైతుల అభివృద్ధికై పాటుబడుచున్నారనియు, ప్రజల యొక్క దీనస్థితిని తొలగించుటకు తగిన అధికారమును సంపాదించుటకై, ప్రజలందరు సాయపడవలెననియు, వినతిపత్రములలో కోరబడిన కోర్కెలను సాధ్యమైనంతత్వరలో నెరవేర్చుటకు తాము సంసిద్ధులై యున్నామనియు, అంతవరకు ప్రజలు ఓపికపట్టి యుండవలెనని హెచ్చరించిరి. కోర్కెలు సత్వరమే సఫలము కానందులకు నిరుత్సాహులు కాకూడదనియు, కాంగ్రెసు సంస్థను సర్వదా పోషించవలసినదనియు కోరిరి.

హిందూపురముతాలూకా పర్యటనము

పెనుగొండ, అక్టోబరు 25:—

గౌ॥ బి. గోపాలరెడ్డిగారు యీనెల 24 వ తేది హిందూపురమునకు వచ్చిరి. వారి వెంట శ్రీకల్లూరు సుబ్బారావుగారు (యం.యల్.ఎ.) కూడనుండిరి. హిందూపురమునకు 9 మైళ్ల దూరమునున్నట్టియు, చరిత్రప్రసిద్ధమైనట్టియు, గేరిపేక్షగ్రామమునకు నిన్నటిరోజున నేపోయి- అచటి దేవాలయమునందలి యద్భుతమైన చిత్రములను దర్శించి మరల హిందూపురమునకు వచ్చిరి.

వినతిపత్రములు

సాయంకాలము 5-30 గంటలకు మ్యునిసిపలు సంఘసభ్యులును, స్కౌట్సుజెంట్లసంఘమువారును వినతిపత్రముల నర్పించిరి. శ్రీవారు వానికి ఉచితరీతిని ప్రత్యుత్తరముల నొసంగిరి.

మ్యునిసిపల్ సంఘమువారిచే యేర్పరచబడిన స్త్రీల ఉద్యానవనముయొక్క ప్రారంభోత్సవము జరిపిరి. సాయంకాలము 6 గంటలకు ప్రాణహైస్కూలు యెదుటనున్న మైదానమున బహిరంగసభ జరిగెను.

అందు కాంగ్రెసు ఆదర్శములను గూర్చియు, మంత్రులుచేసిన పనులనుగూర్చియు, ప్రజల కర్తవ్యమునుగూర్చియు గంభీరముగ నుపన్యసించిరి.

జాతీయపతాకమును ప్రతిష్ఠించుట

25 వ తేది ప్రాతఃకాలము 7-30 గంటలకు మ్యునిసిపలు భవనముపై జాతీయత్రివర్ణపతాకము ప్రతిష్ఠించిరి. పతాకముయొక్క విలువమునుగూర్చి సంగ్రహముగ నుపన్యసించిరి.

తరువాత 8 గంటలకు మోటారులో పెనుకొండకు ప్రయాణమై జరిపోయిరి.

పెనుకొండ తాలూకా

గౌ॥ బి. గోపాలరెడ్డిగారు వేటికుపయము 8-45కు మోటారుకారులో హిందూపురమునుండి పెనుకొండ చేరిరి. శ్రీయుతులు కల్లూరు సుబ్బారావుగారు యం. యల్. ఎ., కె కదిరప్ప యం. యల్. ఎ., యం. యన్ శ్వత్థయ్యగారు, హిందూపురముప్యునిసిపల్ చైర్మనుగారును శ్రీవారి వెనుకనుండిరి. జిల్లాబోర్డు హైస్కూలుభవనముపై జాతీయపతాకము ఎగురుచుండెను. రమ్యముగ అలంకరింపబడిన హైస్కూలు సింహద్వారమువెంట తాలూకా కాంగ్రెసు ఉద్యోగులు, పంచాయతీబోర్డు సభ్యులును శ్రీవారిని పుష్పమాలాలంకృతులుగ నొసర్చి స్వాగతంబొసంగిరి. హైస్కూలుహాలులో బహిరంగసభ ఏర్పాటుచేయబడియుండెను.

విజ్ఞప్తులు

తాలూకా కాంగ్రెసు సంఘము పక్షమున శ్రీ పాణ్యం వెంకటరమణశాస్త్రులవారు వినతిపత్రమును చదివి శ్రీవారి కర్పించిరి. ఈజిల్లాయందు అచిరకాలమునే మద్యపాననిషేధము ప్రవేశపెట్టవలెననియు, పశ్చాలలో నిర్బంధముగ జాతీయవ్యాయామపద్ధతిని ప్రవేశపెట్టవలెననియు, దేశాభిమానము పురోభివృద్ధిగ్రంథములనే పాఠశాలలలో పాఠ్యగ్రంథములగ నేర్పరచవలెననియు, పెనుకొండగ్రామమున నీటిఖరువుచే జనులు చాలకాలముగ బాధపడుచుండుటచే పెనుకొండకు నీటివసతి కలుగజేయవలెననియు వినతిపత్రమున మంత్రిగారికి విన్నవించుకొనిరి.

పిదప పంచాయతీబోర్డువారు తమ వినతిపత్రము చదివి సమర్పించిరి. అందు పెనుకొండకు నీటివసతి కలుగజేయవలెననియు, తమ ఆఫీసుకు స్వంతభవనము నిర్మించుకొనుటకు డబ్బు యియ్యవలెననియు, ప్రతిగ్రామమునను పంచాయతులు స్థాపింపవలెననియు విన్నవించుకొనిరి.

తాలూకా కరణముల సంఘము పక్షమున కార్యదర్శి వినతిపత్రము చదువుచు గ్రామోద్యోగులలో నొక్కరైన రెడ్లకు స్థానిక సంఘములన్నిటికలకు నిల్వు హక్కును ప్రసాదించి కరణముల కట్టి హక్కు లేకుండ చేయుండుట చాల అన్యాయమనియు, కరణములు ప్రభుత్వమునకు పునాది యనియు, వారికి కూడ స్థానిక సంఘములందు ప్రవేశించి దేశసేవ చేయు అవకాశము కలుగ జేయవలెననియు, విన్నవించుకొనెను.

మంత్రిగారి ప్రత్యుత్తరము

తరువాత కరతాళధ్వనులు చెలరేగ శ్రీవారు లేచి తెనుగున నిట్లు గంభీరముగ నుపన్యసించిరి:—

"నాకీ విషయమున స్వాగతం బొసంగి గౌరవించినందులకు నేను మీ కెంతయు కృతజ్ఞుడను.

మీ మెచటికి వెళ్లినను, కాలును, కాలును అనక, ఊరి బయట చాల దూరము వరకు జనులువచ్చి, హడావడిచేసి, మమ్మల్నిచుటనుండి యేమీ ఊసేగింపుతో పిలుచుకొని పోవలెనని తొందర పెట్టుదురు. ఈ ఊరేగింపుల పిచ్చి ఎంతత్వరగా పోయిన సంతసించిది.

జాతీయగీతమును బాలురు చక్కగపాడలేరు పిదప పుట్టిపడునట్టి యాగీతము ప్రజలలో పౌరుషము నుద్దీపింపజేయవలెను. కాని బాలురు దానిని విషాదగీతమువలె పాడినారు. నాకు తీరిక యున్నచో దానినట్లు పాడవలెనో పాడి చూపియుందును.

ప్రార్థనగీతముల విషయమై ఒకసూచన

పలుమతములవారు కలియు నిట్టిస్థలములో ప్రార్థన పద్యములు ఏయొక్క మతమునకు సంబంధించినవిగను నుండకూడదు. అన్నిమతములవర్తించునవిగ నుండవలెను.

మీ వినతిపత్రములందు మీయూరి నీటి యిబ్బందినిగూర్చి ప్రస్తావించినారు.

కాంగ్రెసు మంత్రివర్గమువారు యేమి చేసినను, యేమిచేయకపోయినను, గ్రామములకు నీటివసతి కల్పించవలెనని దృఢసంకల్పులై యున్నారు. ఈవిషయమునే నాను చాల శ్రద్ధ వహించుచున్నాడు. పదిసంవత్సరములలో సాధ్యమైనన్నొక స్కీమును తీర్చుటకు చేయుచున్నారు. అన్యవస్థితులగు అన్ని గ్రామములకు నీటివసతి కలుగజేయబడును. ఒకేతూరి అన్ని ప్రదేశములకు నీటివసతులు కల్గించుట సాధ్యము కానిపని. ఓపికతో వేచియుండవలెను.

దారిద్ర్యములేని ప్రదేశ మేది?

మీ ఊళ్లలో దారిద్ర్యదేవత తాండవమాడుచున్నదనియు, అందుచేత మద్యపాననిషేధమును ప్రవేశపెట్టవలెననియు తెల్పినారు. మిమ్ముల్ని ప్రశ్న అడుగదలచితిని. ఈవిశాలభారతవర్షములో దారిద్ర్యము ఋణాధికలేని ప్రదేశమేమున్నదో చెప్పుడు? ప్రజలు దారిద్ర్యబాధలేక నూడుపూటలు కడుపునిండ తిండితినగల్గిన, మనకు రాజకీయస్వరాజ్యము లేకుండినను తొందర లేదు. మన దేశమునందలి ప్రజలెల్లరును యిట్టి యిబ్బందులచే బాధపడుచునేయున్నారు. కావునసే కాంగ్రెసు ప్రజలలో ప్రబోధము గావించి, స్వాతంత్ర్యము సంపాదించి తదుపరి దారిద్ర్యమును పారదోలవలెనని పోరాడుచున్నది. అయినను మీరు మీ ఊళ్లలో మద్యపాననిషేధమును ప్రవేశపెట్టుమని చాల నమ్మకముగ అడిగినారు. మంత్రులు వచ్చినపుడెల్ల మీరు ప్రజల త్రాగుడు మాన్పు ప్రబోధముచేయుటకు బద్ధకపడుచుండుదురు. మీయన్నామానిగారు చెప్పుచున్నారు చేయుమనుటకు అంతగా సంతుష్టనియు, గట్టిగా చెప్పవలెను. శ్రీ రాజగోపాలాచార్యులు వచ్చినపుడు మీ ప్రజలు మద్యపానమునందు ప్రబోధము గావించి మీ ఊళ్లను శుభ్రపరచుకొనుచు ఏయే ఊళ్లలలో మద్యపాననిషేధము ప్రవేశపెట్టవలెనో, అప్పుడు ప్రవేశపెట్టవలెనో కాంగ్రెసు మంత్రులు ఆలోచించుచేయున్నారు. ఇది చాల కష్టములతో కూడుకొన్నసమస్య. రెండు మూడు సంవత్సరములలో మీ ఊళ్లలో కూడ మద్యపాననిషేధము ప్రవేశపెట్టబడవచ్చును.

పంచాయతీబోర్డుకు భవనము

ఉన్నవన్నియు నుండగ పంచాయతీబోర్డున్నవారు తమ ఆఫీసుకు కట్టడము కావలెనని 4, 5, ట సమంజసము కాదు. దానికి డబ్బు యిచ్చుట సాధ్యమని తోచదు. అది అంత అవసరమైనదియు కాదు

కోట్టివేయు

గ్రామోద్యోగులు-స్థానికసంఘములయొక్క

కరణములు రెడ్లు స్థానిక సంఘముధాన్యము లేకుండుటచే నెట్టియిబ్బందియు నుండదు. మీరు కొట్టుకు వంతులను యువకులెందరో యిట్టి సంస్థల్యందు ప్రవేశించి దేశసేవ చేయ సిద్ధముగనున్నారు. స్థితి యిరుతెగలవారును స్థానిక సంఘములలో లేకున్ననిడుపే మేలని తోచుచున్నది. వీరు పైఅధికారుల కనుసన్నల మెలగి, వారికి భయపడి దేశహితమును పాటింపరేమో అనుభయమును లేకపోలేదు. కరణములు తమకుకూడ స్థానికసంఘములలో ప్రవేశించుహక్కు కావలెనని పట్టుపట్టినచో రెడ్లనుండు హక్కుకూడ తీసివేయబడును. అట్టి ఆలోచన యిప్పు డేమున్నది? గ్రామములయొక్క శాంతిభద్రతలు మీపై నాధారపడియున్నవి. మీరు గ్రామమునకు మేలైనను, కీడైనను చేయగలరు. మీరు బోర్డులలో ప్రవేశింప పోయినను, ఎన్నోవిధముల గ్రామసేవ చేయక వీలున్నది.

విద్యార్థులకు హితము

ఇక ముందుచుట్టుకుండు ఉపాధ్యాయులకు కొంత హితోపదేశము చేయవెంచితిని. మీరు రాజకీయములలో నెక్కువగ పాల్గొనవలెనని నేను చెప్పనేరను. మీరు జాతీయపతాకములను చేతపట్టుకొని వీధులవెంబడి ఎన్నికలకాలమున తిరుగవలెనని చెప్పను. కాని దేశమునందు జరుగుచుండునియమములను శ్రద్ధతో గమనించి, వానినిగూర్చి మీ తల్లిదండ్రులను, మీ ఉపాధ్యాయులను ప్రశ్నించి గ్రహించవలెనని చెప్పుచున్నాను. మీరు సులభముగ చేయగలిగినది ఒక్కటున్నది. మీ దెశోన్నతులను కొనుచుందురు. దేశదారిద్ర్యమునకు మదినుంచి సాధ్యమైనంతవరకు మీరు స్వదేశవస్తువులనే కొనవలెనని చెప్పుచున్నాను.

ఖద్దరు గుడ్డల వెల యెక్కువయని గానిని ధరించుట మానకూడదు. దేశహితమునకుగాను మీరను కొంత త్యాగము చేయవలెను. కావున మీ తల్లిదండ్రులును ఖద్దరును ధరించవలెను.

ఇంకొకతూరి మీ యందరికిని కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచున్నాను.

బుక్కపట్టణమునకు ప్రయాణము

పిదప జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారైన శ్రీ సి ఓబిరెడ్డిగారు పెనుగొండ నీటి యిబ్బందినిగూర్చి కొంతప్రసంగించిరి. పిదప సభ కరతాళధ్వనుల తోడను జయజయధ్వానములతో ముగింపబడెను. 10 గంటలకు మంత్రిగారు ఇచటినుండి కారులో బుక్కపట్టణమునకు ప్రయాణమైయిరి. అచటి కొంతకాలము నుగి, అచటినుండి ధర్మవరమునకు పోయెదరనియు, పిదప ధర్మవరమునుండి, అనంతపురమునకు నాలుగుగంటలకు చేరగలెదరనియు తెలియుచున్నది.

ధర్మవరం

ప్రజల స్వాగతము

స్వకీయవిలేఖరి

ధర్మవరము, అక్టోబరు 26 —

స్థానికపరిషత్సంఘము శ్రీ జెజాలా గోపాలుడు గారు నేడు మధ్యాహ్నము 12-10కు రాగా పెను

రి వ పేజీ చూడండి

"గౌరవమర్యాదలు పోయినవి"

శాంతియు చేకూరలేదు

మ్యూనిచి ఒడంబడికవలె లాయడుజార్జిగారి విమర్శ

జకోస్లావోకియాను కట్టగట్టి రాక్షసి కొప్పగించితిమి

లండను, అక్టోబరు 26:—

లాయడుజార్జిగారు, లిబరలు పార్టి నాయకుడు, తమ మానమును విడిచి, విటీ టెంపిలులో ఉపన్యసించుచు, మ్యూనిచి ఒడంబడికవలన కలిగిన



లాయడు జార్జి

ఉపశాంతి యిపుడు తలవంపులుగ మారినదనియు, గౌరవమర్యాదలను విక్రయించి శాంతిని కొంటిమని యిపుడు గుర్తించబడినదనియు జెప్పిరి.

జకోస్లావోకియా గూర్చి జెప్పుచు, మధ్య ఐరోపాయందలి చిన్న ప్రజాపాలనా సంస్థను కట్టగట్టి, బ్రిటిషు జాతీయపతాకమను యూనియను జాకులో చుట్టి, జక్కులకు జర్మనులకు గూడ స్వాతంత్ర్యమును నిరోధించు కఠినహృదయము దనుని యంతకు ఒప్పగించితి మనిరి.

అబిసీనియా, చీనా, జకోస్లావోకియాలగూర్చి జెప్పుచు, కొలతివత్సరక్షులలో మనము గౌరవమనెడి నిచ్చెనమెట్లను ఒకదానితరువాత నొకటి దిగుచుంటిమి. ఇంతకన్న విసుగుకు పోగలమా?"

కొంతకాలమువరకయిన యుద్ధము తప్పినదను వార్త చినుసరికి మనకు మనమందరము ఆనందించితిమి. యుద్ధభీతిని కొంతవరకయిన నివారింపబడినదికాని మనగౌరవము పోయినది; మనకు శాంతియు చేకూరలేదు." అని లాయిడు జార్జిగారు నుడివిరి.

మిత్రులు లేనియుద్ధం

హిట్లరు ప్రజలయిచ్ఛదులను తొలగించుటకుద్దేశించలేదు. తన దేశమునకు చుట్టునున్న ప్రజాపాలనాస్వాతంత్ర్యము గల దేశములను, సుడేటానులకు జర్మనులకు జక్కులకు సరిసమాన న్యాయము చేకూరు పరిపాలన యుండుట వాని కిష్టములేదు.

"నేడు బ్రిటిషు దేశమును ఎన్ని దేశములు అనుసరించగలవు? 58 దేశములకు బదులు నేడు రెండు దేశము లయినను బ్రిటన్నే అనుసరింపజాలవు.

"నివరకు శాంతి యుండదు. యుద్ధమే జరుగును. అదియు మిత్రులులేనియుద్ధము జగుచును" అని లాయడుజార్జిగారు దెలిపిరి. [రూటరు]

హంగరి షరతులు

జక్కు ప్రభుత్వం

అంగీకరించుట

ఆక్రమణకు వారముకన్న ఎక్కువవ్యవధి కోరుట

మంత్రివర్గంలో రుతేనియా ప్రతినిధులరాజీనామా

ప్రేగు, అక్టోబరు 26: —

ఉభయులు ఆమోదించిన జిల్లాలను ఆక్రమించుటకు హంగారు దెలిపినమరగులను జకోస్లావోకియా అంగీకరించుచు, దేశాకతాకీదును హంగరి మంత్రికి విదేశాంగమంత్రి బాల్కవిస్కీగారు అందజేసిరి. ఆప్రదేశం ఆక్రమించుటకు మాత్రం ఏడాదికి మించి గడువు పొసంగవలెనని కోరిరి. ఇంకను తగవులోనున్న ప్రాంతముల గూర్చి పరిష్కారము జర్మనీ ఇటలీల మధ్యవర్తిత్వం ద్వారా జరుగవచ్చునని గూడ అంగీకరించబడెను.

మంత్రివర్గంలో నున్నరు తేనియా ప్రతినిధులు యిరువురు రాజీనామా నొసగిరి. ఈ ఒడంబడికవలన కార్పేతియా రష్యనుల హక్కులు త్యాగము చేయబడిన దని వారి యుద్దేశము.

రుతేనియా మంత్రివర్గపు అధ్యక్షుడగు డా॥ బ్రాడీగారుగూడ రాజీనామా నొసంగిరి.

డా॥ బ్రాడీగారి బదులు వాలాసినుగారు అండరు సెక్రటరీ అధ్యక్షత వహించును.

మధ్యవర్తుల పరిష్కారమువలన ప్రజా నిర్ణయమే ఉత్తమమార్గ మని డా॥ బ్రాడీగారు దలంచిరి.

జెకోస్లావోకియా ప్రభుత్వమునం దున్న జర్మను ప్రతినిధులు హంగరితో రాయబారములు జరుపునపుడు తాము గూడ నుండ గోరిరి.

హంగరి సూచించిన ప్రకారము మధ్యవర్తుల పరిష్కారప్రకారమే జరిగి పోలిషు ప్రభుత్వము నాహ్వానించినచో, రుమానియా ప్రభుత్వమునుగూడ ఆహ్వానించవలె నని జక్కు ప్రభుత్వము కోరెను. (రూటరు.)

ప్రపంచ కార్మికసభ

రైళ్లు మోటారు సర్వీసు పనుల గంటలు

యన్. యం. జోషిగారి ఉపన్యాసము

లండను, అక్టోబరు 25:—

నేడు జరిగిన ప్రపంచకార్మికమహాసభయందు రవాణా, రహదారిసర్వీసులందు పనిచేయుగంటల నిర్ణయమునూర్చి ప్రత్యేకముగ నొక సభ జరుపుటనుగూర్చి చర్చింపబడెను.

ఇండియాప్రతినిధి యన్. యం. జోషిగారు ఉపన్యసించుచు, భాషింపుటను సభా ఫలితముగ ఇండియాలో రైల్వేసర్వీసులందు కొన్ని తరగతుల పనివారికి వారమునకు 60 గంటలపని నిర్ణయింపబడినదని దెలిపిరి. ఇటీవల జరిగిన కొన్ని క్రొత్తశాసనముల ప్రకారము మోటారు డ్రైవరుల గంటల నియమము 56 వరకు తగ్గించబడెననియు, కావున రైల్వేవారిగూర్చి గూడ ఆలోచించి గంటలు తగ్గించుట మంచిదనియు జెలిపిరి.

రైల్వేల సర్వీసు గంటలగూర్చి ప్రత్యేకముగ సభ జరుపవలెనని కొందరు ప్రతినిధులు పట్టుబట్టిరి.

అంతర్జాతీయ కార్మిక కార్యాలయం డైరక్టరు బట్లరుగారు, చర్చను నుగించుచు తమ కార్యాలయమువారు రైల్వే సర్వీసులనుగూర్చియే 1939 సం॥ న సభ జరిపినచో సంఖ్యలు తగ్గూరు చేయగలరనియు, రహదారియనగనైలు, మిసిసిపీ, యాంగ్టి నదులపై పడవల సర్వీసుగూడ అర్థమగుననియు, కొన్ని దేశములలో 44 గంటల నియమమే యింకను అనుసరింపబడునపుడు, కొన్నిచోట ఆప్పుడే 40 గంటలు చేయవలెనని ఆందోళన గలదనియు చెప్పిరి.

రేపు ఓటింగు జరుగును. 1939 సం॥ సభ జానులో న్యూబాయందు జరుగును. (రూటరు)

ఇంగ్లాండు అమెరికా వర్తకసంధి

రాయబారములు ముగియనున్నవి

న్యూయార్కు, అక్టోబరు 26:—

ఆమెరికా కనడా వర్తకసంధి రాయబారములు పూర్తియై సంధి మసరతులు సంతకమునకు సిద్ధముగనున్నవి. ఇంగ్లాండులో ఒడంబడిక కాగానే యిందు సంతకము లగును.

ఇంగ్లీషు ప్రభుత్వం జబాబు నిన్నటే అందినది. మోటారులు మండుగూర్చి కొన్ని సౌకర్యములు చూపబడెననియు తెలియుచున్నది. ఒడంబడిక పరుదురుటకు సర్వము సిద్ధమయిన దిగాని ఎంతలో పరుదురో చెప్పజాలనని కార్డెలుహలు గారు దెలిపిరి. బ్రిటిషువారి జబాబు సంతృప్తికరముగ నున్నదాయని యడుగ ఏమియు చెప్పలేకుండిరి. (రూటరు)

రుమానియా గోదుమలు

ఇంగ్లాండు యుద్ధావసరమునకై కొనుట

లండను, అక్టోబరు 26:—

బ్రిటిషు ప్రభుత్వమువారు రుమానియా దేశములోని గోదుమలను 200,000 టన్నులు 10 శతమ్ల పానుల చొలువగలవి కొనిరి.

యుద్ధసమయమునందు ఉపయోగించుటకై నిలువయుంచుటకు దేశరక్షణ కార్యాలయమువారు కొనియుంచిరి. (రూటరు)

అమెరికాకు 7000 విమానములు

న్యూయార్కు, అక్టోబరు 26:—

ప్రభుత్వమువారు 7000 విమానములను నిర్మించుటకు నిశ్చయించిరని రూథియస వార్త తెలియుచున్నది. (రూటరు)

ఈజిప్టు నౌకాదళము

36 ముందుగ నిర్మించబడును

కైరో, అక్టోబరు 26:—

దేశరక్షణ సంఘమువారు ఈజిప్టు నౌకాదళమునకు ప్రాతిపదికముగ 36 నౌకలకు 3,500,000 పౌనుల ఖర్చుతో రెండేండ్లలోగా కట్టుటకు నిశ్చయించిరి.

బ్రిటిషు నౌకాదళము పేలెనట పనిలో నున్నను ఈజిప్టు తీరమును రక్షించుటకు యిది పరిపోవునని తెలుపబడు చున్నది. (రూటరు)

ఐర్లాండు రక్షణ

డివెలరాగారి క్రొత్త చట్టం

డబ్లిను, అక్టోబరు 26:—

డివెలరాగారు దేశరక్షణవిధానమంతయు, విమానదాడినుండి రక్షణగూడ ప్రభుత్వమువారు పునరాలోచనచేయుచున్నారని, వయలుచదళలో జెప్పిరి. క్రొత్తచట్టము త్వరలో ప్రవేశపెట్టబడును.

స్థానికాధికారులు విమానదాడినుండి రక్షణ సాధనములను ప్రజలకు నేర్పుట నిర్బంధముచేయబడును.

కాన్స్టిబులుగారి సూచన

ప్రతిపక్షనాయకుడగు కాన్స్టిబులు గారు యునైటెడు ఐర్లాండు పార్టీ కన్వెంషను సభయందుపన్యసించుచు దేశపరిపాలన బాగుచేయుటకును, ఐర్లాండు రక్షణవిధానమునూర్చి ఆలోచించుటకు క్రియోగ్యమగు ప్రభువు, డివెలరాగార్లు కలిసి సభచేయుటకు చేంబరులేనుగారు యేర్పాటుచేయవలెననిరి.

ఐర్లాండు విభజనగూర్చి యిటీవల డివెలరాగారు జెలిపినవిషయములను విమర్శించుచు, ఆ ప్రకటన సమస్యా పరిష్కారమునకుద్దేశింపబడినది కాదనియు, స్వదేశమున రాజకీయపక్షబలమధికము చేసికొనుటకుద్దేశింపబడినదనియు జెప్పిరి.

ఉత్తర ఐర్లాండు రక్షణకు విమానదాడి నిరోధదళము 160 మంది ఉద్యోగులను 4800 సైనికులనుచేర్చుటకు నిశ్చయించినట్లు బ్రిటిషు యుద్ధకార్యాలయంవారు ప్రకటించిరి. [రూటరు]

బ్రిటిషు మంత్రివర్గము

పాలస్తీనా గూర్చి చర్చించుట

క్రొత్తమంత్రులపేర్లు దాఖలుచేయుట

లండను, అక్టోబరు 26:—

ప్రధానమంత్రి చేంబరులేనుగారు నేడురాత్రి రాజుగారిని బకింగహాము కోటలో దర్శించి క్రొత్తమంత్రుల పేర్లు దాఖలుచేసిరి.

నేటి మంత్రివర్గ సభయందు పాలస్తీనాలో పరిస్థితులను గూర్చి చర్చించరనియు, ప్రభుత్వ విధానము గూర్చిన ప్రకటన 8/11 తేదీన పార్లమెంటు సమావేశ మయిన వీడప ప్రకటింపబడునని యు తెలియుచున్నది.

ఈలోగా వుడుహెడు కమిషను నివేదిక ప్రకటింపబడును.

దేశరక్షణకై సమర్థులను వాలంటీయదళమును స్థాపించవలెనని ప్రజలలో కలిగిన వాంఛను గూర్చి గూడ మంత్రివర్గమువారు యోచించిరి.

సర్ప్లయి మంత్రిని నియమించుటను గూర్చి గూడ ఆలోచించిరి. ఈవిషయమున స్థిర నిర్ణయమునకు వచ్చులోపున మరికొంత సమాచారము తెలిసికొని దెలుప, డిఫెన్సుడిపార్టుమెంటువారిని కోరిరి.

దేశరక్షణ దళాధికారియగు మంత్రిని నియమించుటనుగూర్చి గూడ యిట్లే నిశ్చయించిరి. (రూటరు)

రిబెనుట్రాపుగారు

బెర్లిను, అక్టోబరు 26:—

జర్మను విదేశాంగమంత్రి హెర్వాను రిబెనుట్రాపుగారు రోమునకు వెడలిరి.

చిల్లి అధ్యక్షునియెన్నిక

సాంటియాగో (చిల్లి), అక్టోబరు 26:—

చిల్లిప్రభుత్వాధ్యక్షునిగ సాంప్రదాయపు ఫ్రంటు పార్టీ అభ్యర్థి ఎస్. పీడ్రో అగిరిగారు ఎన్నుకొనబడిరి. (రూటరు)

డూషులండు ప్రమాదము

న్యూయార్కు, అక్టోబరు 26:—

హాంబర్గునుండి న్యూయార్కు వచ్చుచున్న "డూషులండు" అను జర్మను నౌకయందు 100 ప్రయాణికులు, నిండుగ క్రిష్టమసుపిల్లల క్రిష్టమసు బొమ్మలుఉండెను. అగ్నిప్రమాదము సంభవించి రెండుగంటలలో చల్లార్చబడెను. ఈలోగా సహాయము వచ్చిన స్టీమరుల అవసరము లేకుండెను. (రూటరు)

చెటుఫీల్డు ప్రభువు

ఇండియాకు పయనమగుట

లండను, అక్టోబరు 26:—

చెటుఫీల్డుప్రభువుగారు, సర్ ఎర్నెస్టు స్టాన్లీ మెంజరు, మేజరు జనరలు సర్ బి. ఎన్. సెర్గి సను బ్రూకు కర్టినీగార్లు ఇండియాలో సైన్యపునరుద్ధరణగూర్చి విచారించుటకు ఇండియాకు నేడు బయలుదేరిరి. (రూటరు)

మామెలు

పూర్ణ స్వాతంత్ర్యం కోరుట

కైనాను, అక్టోబరు 27:—

మామెలు డయటునందు మామెలు జర్మను నాయకులు సంపూర్ణ స్వాతంత్ర్యము, పోలీసుపై అధికారముగూడ కోరుచు గంధికోపన్యాసము లొసంగిరి. సభానంతరమున వేలకొలది ప్రజలు జర్మను కౌన్సులుజనరలు బసవద్దకుపోయి జయధ్వానములు చేసిరి. (రూటరు)

బొంబాయికి సోషలిస్టు మేయరు

మాసానీగారికిగల అవకాశములు

బొంబాయి, అక్టోబరు 27:—

బొంబాయి మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా కే. ఎఫ్. నారిమెన్ గారు నిలువగూడదని నిర్ణయింపబడుటచే కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శియగు ఎస్. ఎస్. ఆర్. మాసానీగారికి ప్రభుత్వమును, మేయరుగూడనగు అవకాశములకలవని తలంపబడుచున్నది.

సెలెక్షనుబోర్డువారిచే నారిమెన్ గారి అభ్యర్థిత్వము నిరాకరింపబడలేదని తెలియుచున్నది. నారిమెన్ గారివిషయమై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు గావించియుండినతీర్మానమునకు అర్థమేమో అలహాబాదు కాంగ్రెసు కార్యాలయమువారినుండి కనుగొనబడుచున్నది. ఇదియిట్లుండ మునిసిపాలిటీలో మునిసిపల్ కమిషనగు టాంటన్ గారిని తొలగింపవలెనని కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన తీర్మానముపై నారిమెన్ గారు ఆవలంబించినవైఖరియు, కాంగ్రెసు కార్యక్రమమునుండి ఆయన వైదొలగుట కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారిని ఆయనవిమర్శించుట సెలెక్షనుకమిటీకి అసంతృప్తికలుగజేసెనని.

ఈ మాట మేయరుపదవి పార్సీయతనికి చెందవలసియున్నది. నారిమెనుగారిని కాంగ్రెసువారు అభ్యర్థిగా నిలుపుటో మేయరుపదవికిగూడ ఆయననే నిలువవలసియుండురు. ఇట్లు జరుగకుండుటకయి మాసానీగారు వారుసభ్యునిగా నిలువబెట్టగెలిపించి ఆయననే మేయరుగాచేయ నుద్దేశించుచున్నారని తెలియుచున్నది.

[యు. ప్రె.]

పంజాబు మంత్రివర్గపార్టీ

7 గురు సభ్యులు తొలగిపోవుట

లాహోరు, అక్టోబరు 26:—

మంత్రుల పార్టీనుండి హిందూ ప్రోగ్రెసివు పార్టీసభ్యులైదుగురు, ఖాల్సా సేవనలుపార్టీ సభ్యులు యిద్దరు తొలగిపోయిరి. ఐనను మంత్రివర్గపార్టీబలము 174 సభ్యులు గల సభలో 120గా నుండును. మంత్రులకు సహాయము చేయుటమానిన రాజా నరేంద్రనాథు మున్నగువారు గవర్నరు సభను ప్రారంభించునప్పుడు సభకువచ్చుట మానిరయితిరి. తొంగలాడనములకు తమ అసమ్మతిని జెలిపెదరు. మామూలుప్రకారం కాంగ్రెసుపార్టీవారు గూడ సభకు రారు.

గ్రామపంచాయతులకు సివిలు, క్రిమినలు పవర్లిచ్చుపంచాయతీబిల్లు తిరుగుచేయబడుచున్నది.

లాహోరు కార్పొరేషను విషయమై గూడ ఒకబిల్లు వ్రాయబడుచున్నది.

(అ. ప్రె.)

విమానములనుండి కరాచీనగరరక్షణము

విమానదాడులు, రక్షణవిధానము ప్రదర్శింపబడును

కరాచీ, అక్టోబరు 26:—

నేడుదయము 5-45 నుండి 6-15 వరకు నగరములలోని విద్యుచ్ఛక్తిదీపముల నార్పి ఆ సమయమున వీధులలో పోవుచున్న బండ్లన్నియు ప్రక్కదీపములుంచునవలెను గాని ముందుదీపములుంచుకొనరాదని ఆజ్ఞాపించి రెండు విమానములు పైనుండివచ్చి నగరమునవదలిముఖ్యస్థలములమీద బాంబులు వేయుచున్నట్లును క్రిందనుండి సైనికులు ఆస్థలములను రక్షించుచున్నట్లును ప్రదర్శింపబడును. హార్బరువద్ద మనోరాఅనుస్థలము, నగరమునందు జెలూచీ బారకాసులు, కంటోన్మెంటు ప్రభుత్వ భవనమువద్ద యిట్టిప్రదర్శనములు జరుగును. [అ. ప్రె.]

డిటెన్యూలకు ఉద్యోగములు

కలకత్తాకార్పొరేషనువారి తీర్మానము

కలకత్తా, అక్టోబరు 26:—

విచారణలేకుండ ఇంతవరకు బెంగాలు మిత్రులలో ఎమెండుమెంటు ఆక్టుక్రింద చెరసాలలో నుంచబడిన కార్పొరేషను ఉద్యోగులను తిరిగి వారిపూర్వపు పదవులలో నియోగించుటకు కలకత్తాకార్పొరేషనువారు తీర్మానించిరి. డిటెన్యూలుగా నుండి విడుదల చేయబడినవారికి ఆరెస్టు సమయమున నెంత జీతము ముట్టునుండెనో అంతజీతము ముట్టవలెనుగాని కమిటీవారు సూచించిన హెచ్చుగ్రేడు వర్తింపరాదని ఐరోపీయులపక్షమున కమిషనుగారు ప్రతిపాదించిన సవరణ నిరాకరింపబడెను.

భారత శాసనసభలో ప్రతిపాదింపబడిన జీవకారుణ్యబిల్లును సభవారు ఆమోదించిని. నేరస్థులకు చెబ్బలశిక్ష యొసంగవలెనని నలహా నిచ్చిరి. కార్పొరేషనవారి ఆర్థికస్థితి ననుసరించి సార్వజనీన దుర్గాపూజ సమయమున ఆరోగ్యసాంఘిక ప్రచారనములకయి ప్రతియేట యిచ్చుచుండిన 7,450 రూపాయలను కార్పొరేషనవారు ఈ యేడు నిరాకరించిరి. (అ. ప్రె.)

హంకోఆక్రమణము

పూర్తియగుట

నగరములో పెక్కుభాగములు కాల్చబడుట

తటస్థస్థలము ప్రత్యేకింపబడుట

బ్రిటిషుప్రతినిధి చియంగుకేకును చూచుట

షాంగై, అక్టోబరు 26:—

హాంకో, సాన్యాసు, పూచంనగరములు మూడింటి ఆక్రమణమును జాపానువారు పూర్తి చేసిరి. విశేషసైన్యము, 26 యుద్ధవిమానములు వచ్చినవి.

జపాను కార్యాలయం కాల్చబడుట

హాంకోనగరమునందు అడ్మినిస్ట్రేటివు జోన్సులో యిప్పటికి ఒక్క భవనమే మందుగుండుచే ప్రేల్చబడినది. బ్రిటిషు నౌకాదళాధికారులు యిట్టి భవనములనుండి ప్రేలుడు వస్తువు లన్నింటిని తీసివేసిరి. యోకోహామా స్పెసలుబ్యాంకునుండిగూడ ఆయుధములను తొలగించిరి.

అదివరకు జపాను ప్రతినిధిసాలన క్రిందనున్న ప్రాంతమును పోయిచూడగ యిండ్లన్నియు లూటీచేయబడియుండుటయేగాక సిపాయిల నివాసములు కాల్చబడి జపాను ప్రతినిధి నౌకాదళాధికారి నివాసములు మందుగుండుచే ప్రేల్చబడియున్నవి.

చోయిలుండు నగరమునందు కుమింగుటుంగు ఫాక్టరీ కార్యాలయములు, ఇనుము కర్మాగారము లుయింకసుమండుచున్నవి. జనరలు చియంగకాయిషేకు గారి కేంద్రస్థానము చుట్టుపట్ల యిండ్లన్నియు కాలుచు అనేకమంట లసుపడెను. టెలిఫోను తీగలు చాలచోట్ల త్రెంపివేయబడినవి.

బ్రిటిషువారు క్షేమము

హాంకోనగరమునం దున్న సుమారు 250 మంది బ్రిటిషువారు యిరువురు 50 మంది క్షేమముగానున్నారు.

స్పెసలు పరిపాలన గల బిల్లాలలో అంతయు శాంతముగ నున్నది.

రాత్రింతయు మండిన మంటలు ఉదయము సరికి తగ్గుచున్నవి. నేడు ఉదయముగూడ దేశీయులున్న ప్రాంతములందు మాత్రము యింకను ప్రేలుడు శబ్దములు వినబడు చుండెను.

హాంకో, అక్టోబరు 25:—

హాంకోనగరమున జాపానుసేనలు ప్రవేశించువేళకు మందుగుండ్లతో నింపబడిన యిండ్లు ప్రేలునట్లుగ మిలిటరీ భవనములందు, ప్రభుత్వ కార్యాలయములందు ఏర్పాటుచేయబడి రంజకములు నుట్టించబడెను. అదివరకు జాపాను కన్సెసనగానున్న ప్రాంతమంతయు ధ్వంసము చేయబడెను. ఆకాశమునంటు మంటలు, చచ్చియున్న వారి మూల్గులతో బీభత్సముగానున్న సమయమున జాపానుసేనలు ఆనగరు ప్రవేశించినవి. బ్రిటిషు కన్సెసను ప్రాంతములో ప్రాణరక్షణకై పారి వచ్చినవారు నిండియుండిరి.

రూటరు కార్యాలయము అరుసుపై నాల్గు కుటుంబములు బసచేసియున్నవి.

హాంకో జెస్లేవ్టేపను, మార్గమునందు యిండ్లు కాలిన సివిలుప్రజలు తలదాచుకొన్నారు.

వీధులలో యుద్ధం

పూచ సనగరమునందు జాపానుసేనలు ప్రవేశించిన పిదప వీధులలో చీనావారు యెదుర్కొని యుద్ధము చేసిరి. కాని నేడు దయం సరికి (26 తేదీ) నగరం పూర్తిగ ఆక్రమించబడెను.

8 గంటలసరికి హాంకోకు 15 మైళ్లదూరమునందున్న కిన్మెయూను జపానువా రాక్రమించిరి.

రక్షకస్థలం

హాంకోలో బ్రిటిషు, రష్యను, జర్మను, ఫ్రాంసువా రుండిన ప్రాంతమును, దేశీయులున్న ప్రాంతము కొంతయు తటస్థరక్షకస్థలముగ నుంచుటకు ఏర్పాటులు పూర్తియైనవి. జాపాను, చీనా ప్రభుత్వములు రెండు అంగీకరించినవి. విదేశీయులసంఘము లాప్రాంతమును వశపరచుకొనెను. పాదరు జాకింటుగారు, ఫ్రెంచి మంత్రి గురు దీనికి అధికారిగ నున్నాడు.

చియంగుషేకు యానాన్సులో గలడా?

చీనాలో నున్న బ్రిటిషు రాయబారి సర్ ఆర్చిబాల్డు క్లార్కు కెరుగారు నేటిరాత్రికి చేరనున్నారు. వారు చియంగ కాయిషేకును చూడగలరు. మధ్యపడి రాజీయత్నములు చేయవలెనని ఆతనికి ఉత్తరువు లేమియు పంపబడలేదు. అయినను కృషిచేయుచున్నారు. చీనాలో అంతర్గతభాగమునకు పోవు దేశీయులు వారు చాలకాలము క్రిందటనే చేరుకున్నారు. (రూటరు)

తూర్పుగోదావరి

హెూహెూపతికు సంఘసభ

రాజమండ్రి, అక్టోబరు 27:—

తూర్పుగోదావరి జిల్లా హెూహెూపతికు సంఘసభ యీనెల 30 వ తేదీ మధ్యాహ్నం రెండుగంటలకు అమలాపురంలో జరుగుతుంది. ఆవాళ సాయంకాలం బహిరంగసభకూడా ఆక్కడజరుగుతుంది. తూర్పుగోదావరి జిల్లాలోవున్న హెూహెూపతికు డాక్టరులు మెచ్చదగినవారున్నూ ప్రజలున్నూ కూడా ముఖ్యంగా రావాలెనని అని మండల హెూహెూపతికు సంఘాధ్యక్షులు దుర్వూరు రామకృష్ణరావుగారు తంతినిచ్చారు.

వరదబాధ

సాయము చేయుము

పంచధారానది వరదలు

బాధితులు అన్నములేక మలమలమాడుచున్నారు

అనేక గ్రామములు నాశనమాయెను

జోగయ్యపంతులుగారి విన్నపము

శ్రీకాకుళము, అక్టోబరు 28 —

శ్రీకాకుళము, ఉత్తర విశాఖపట్టణాల్లో కాంగ్రెసు సంఘాధ్యక్షులగు వి. వి. జోగయ్యపంతులు, ఎం. ఎల్. సి., గారు పంచధారానది వరదలవలన బాధచెందినవారికిసాయము చేయవలసినదిగ ఈ క్రింది విన్నపమును చేయుచున్నారు:—

"మద్రాసు రాజధానిలోని శ్రీకాకుళము, పాతపట్నం తాలూకాలలో పంచధారానది వరదలవలన అపారనష్టము సంభవించినదని మీకందరకు ఇప్పటికి తెలిసియే యుండును. అరటి, కొబ్బరి మొదలగు ఫలవృక్షముల తోటలెన్నో నాశనమాయెను. చాలగ్రామములలో బీదవారి కొంపలు మునిపోయెను. పంటలతో నిండియున్న పొలములు మునిగిపోయెను. నదిపొడ్డున 4, 5, అడుగుల యెత్తునున్న గ్రామములప్రక్క మెరక పొలములు వరదలవల్ల ఇసుకతో కప్పబడియున్నవి. నదియొక్క కట్టలు కొన్నిచోట్ల కొట్టివేయబడెను. తుంగతేవరదొడ్డ నది దానియొక్క మార్గము తప్పించినది. గ్రామములలోని ధాన్యము వేరుశనగ రాసులు, గరిసెలు వరదలవల్ల కొట్టుకుపోబడెను. మధ్యతరగతుల ప్రజలు, భాగ్యవంతులుగూడా దరిద్రులయిరి. బీదల యొక్క స్థితి వర్ణనాతీతము గనున్నదని చేరి చెప్పనక్కరలేదు. చాలమంది ఆకలిబాధతో మలమల మాడుచున్నారు. కొన్ని సహాయసంఘములు ప్రభుత్వోద్యోగులు కొంతవరకు సాయము చేయుదున్నారు. అధికము ఒక లక్షరూపాయ లైన నష్టముండవచ్చు నని కొనుచున్నారు. ఎంతో సహాయ మవసరమై యున్నది. వెంటనే సహాయము చేయనియెడల అపరిమిత బాధకు లోనుగావలసి వచ్చును.

ఇట్టి పరిస్థితులలో ఉత్తర విశాఖపట్టణ జిల్లా కాంగ్రెసు కార్యసంఘంవారు ఉదార హృదయులనుండి విరాళముల వసూలుచేయ నిశ్చయించిరి. నేను జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షునిగా బాధితులకు విరాళముల విరివిగ పంపించవలసినదిగను, విరాళములు పంపగోరువారు ఉత్తర విశాఖపట్టణ జిల్లా కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కాకుళము అను చిరునామాకు పంపగోరెదను.

లాటరీ మూలమున గొప్ప ఐశ్వర్యము

బొంబాయినివాసికి రెండులక్షలు లభించుట

బొంబాయి, అక్టోబరు 27:—

బొంబాయి నివాసియగు శ్రీ వకోత్తంభాకర్ అను వకనికి లాటరీ మూలమున రెండు లక్షల రూపాయలు లభించి గొప్ప ఐశ్వర్యము వచ్చెను.

సీజర్విచ్ స్వీపుటికెట్టు నొకటి యితడు కొనియుండి నందున నిన్నటి రోజున పై సొమ్ము అతడు గెలిచి నట్లు తెలియ వచ్చెను.

(అ. ప్రె)

కాంగ్రెసుసభ్యుల జేర్పుట

గుంటూరుజిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శి ప్రకటన

తెనాలి, అక్టోబరు 27:—

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి యిట్లుతెలియపుచ్చుచున్నాడు. జిల్లాయందు కాంగ్రెసు సభ్యుల చేర్పుటకు అక్టోబరు 31 వ తేదీ ఆకరురోజు వ్యక్తులవద్దనుండెడు సభ్యత్వపు దరఖాస్తు పుస్తకములన్నియు నవంబరు 2 వ తేదీలోగా జిల్లా కాంగ్రెసు కార్యాలయము అందవలెను. తాలూకా టవును, గ్రామ కాంగ్రెసు సంఘములు వాటిని యీనెల 31 వ తేదీలోగా అందజేయవలెను. కమిటీల అధిక సంఖ్యాకపు సభ్యులను జేర్పుటకు యత్నము పడవలెను.

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలు

గుంటూరుజిల్లాబోర్డు ఎన్నికప్రజాస్వామ్యయుతముగా అత్యవసరమగుగా 200 బాంబాయిల్లు కావలసియున్నవి. బాలంటీర్లుగా నేవలేదలచువారు వెంటనే హెూహెూపతికు సంఘాధ్యక్షులు జిల్లా కాంగ్రెసు ఆఫీసుకు తెలుపవలెను.

గౌ॥ గోపాల రెడ్డిగారి పర్యటనము

(6 వ పేజీతరువాయి)

గొంపి, యిక్కపట్టణము, క్రొత్తచెరువు గ్రామములనివచగా నీయంగారికి విచ్చేసిరి.

మంత్రిగారు ట్రాలెలర్స్ బంగళాలోనికి వెళ్లి భోజనం యించుక సేదతీర్చుకొనిరి.

హైస్కూలులలో స్వాగతము

మంత్రిగారు ప్రథమమున హైస్కూలుకువెళ్లి, అచ్చట ఉపాధ్యాయసంఘమువారు సన్మాన పత్రము నొసగగ తమ కష్టసుఖముల వివరించుకొనిరి. మంత్రిగారు తగు విధమున ప్రత్యుత్తరమిచ్చిరి.

బహిరంగసభ-విజ్ఞప్తులు

టౌన్ మందిరమున ఏర్పరుపబడిన బహిరంగ సభకు మంత్రిగారు వచ్చి తమకొఱకేర్పరచిన యున్నతాసనమున నాసీనులైరి. స్థానిక కాంగ్రెసు సంఘమువారు స్వాగతమొసగుచు తమ వినతి పత్రమునందు ఈతాలూకా కష్టముల గురించి తెలిపిరి.

మంత్రిగారి మహోపన్యాసము

మంత్రిగారు ప్రత్యుత్తరమిచ్చుచు ఇట్లు చెప్పిరి:—

మీకు చేయవలసిన సౌకర్యములగూర్చి కాంగ్రెసు సంఘమువారిపుడు వివరించిరి. మాత్రులను మేము మీపాటి అధికారమునకు వంపబడినవారము అహరిన్నశములు మేము మీకు సౌకర్యములు కలిగించుటకే ప్రయత్నించుచున్నాము. కాని మేము వెంటనే యట్లన్ని సౌకర్యములు చేయకుండుటకు కారణము దేశ దారిద్ర్యమే చట్టములను పేరిట కూడ మా కెన్నియో చిక్కులు గలవు మీ వారి నీదలు. ఇప్పటికి యెక్కువ పన్నులతో బాధపడుచున్నారు. ఇట్టి సౌకర్యములను గలిగింపవలెనన్న నింకను ఎక్కువ పన్నులు విధింపవలసియుండును. ఇపుడు మీరు చెల్లించు ప్రతి దమ్మిడాని సంగతి ఎంతో జాగ్రత్తతో మేము ఖర్చుపెట్టుచున్నాము. మద్యపానని షేధమువలన ప్రతి సంవత్సరము లక్షల కొలది మేము కోల్పోవుచున్నాము. ఈ రీతిగ కోల్పోయిన పైకము నెట్లు సరి చేయవలె ననుటయే గట్టి చిక్కుగా నున్నది. మాకు సంపూర్ణాధికారము లున్న నెట్లో యెగట్లు సరి చేసికొనవచ్చును.

కాంగ్రెసు బలమును వృద్ధిచేయుడు

మీ కందరు సేక్ష మనస్సుతో కాంగ్రెసు అభివృద్ధికై పని చేసిన మాకు బలము సెక్కువయ్యి కొరకమును వచ్చును. అపుడు విదేశీయుల ప్రాబల్యమును గూడ లద్దంప వచ్చును. అంతవరకు మేమేమి చేయగలము? కన్నీరు కార్చవలసినదే! మీ కష్టములు మాకు తెలియవా? పల్లె పల్లెలు తిరుగుచున్నాము. ఎక్కడ చూచిన నొకటే గుస్సాటి.

పసుపుపచ్చ పెట్టెలలో మాకు ఓట్లు నిచ్చినంత మాత్రమునే మీ భర్మము ముగిసినదా? మాకన్ని విధముల బలము నీయవలదా? ఎట్లా బలము నిచ్చుట? అందరును మా సంకల్పమును కాపాడగా 0-4-0 చందా నిచ్చి కాంగ్రెస్సభ్యులుగా చేరుట. నేడే మీరు ఇంకను కాంగ్రెసులో చేరకున్న; నందు సభ్యులుగా చేరుటకు స్థిర సంకల్పము చేసికోవలెను. మీలో నెంత మంది కాంగ్రెసు సభ్యులుగా చేరినారో విచారించితిరా? మీజిల్లా కాంగ్రెసు ఆఫీసులో లెక్కలు చూచిన 100 కి ఒకరు మాత్రమే సభ్యులుగా చేరినట్లు కన్పట్టుచున్నది. కాంగ్రెసు మీరు బలపరుపకున్న మేమేమి చేయగలము? బలము లేకున్నను మేము ఎన్నియో మీకు సౌకర్యములచేయుటకు ప్రయత్నించుచున్నాము. ప్రాజెక్టులు మున్నగు నిర్మాణములకును, ఇతర సౌకర్యములకును ధనమియ్యవలెనన్న, మీరు చెమటయోడిచి యిచ్చిన పన్నులనుండికదా యివ్వవలెను? మీరెట్టి స్థితిలోనున్నారో మీగవర్నమెంటుగూడ అదే స్థితిలోనున్నది. దీనికితోడు మద్యపాననిషేధము. ఇది యన్ని మండలములలోను నెరవేర్చిన, అయిదు లోల్లగనము లోటు వచ్చును. ఈ లోటు నెట్లు పూడ్చుట? మేమిట్లు క్రమపడుచుండ మీరేమి సాయముచేయుచున్నారు?

పంచాయతీలు వార్తాపత్రికలు తెప్పించుకొనగూడదు

వార్తాపత్రికలను జెప్పించుటకుగూడ పంచాయతీలు కథికాతాలు లేవంటిరి. ఈ సందర్భమున పంచాయతీ స్థాపనోద్దేశములు మీరు సరిగా గ్రహింపవలెను. ప్రజలయారోగ్యమును రహదారుల సౌకర్యములను, గ్రామపారిశుద్ధ్యమును, తదితర రావశ్యకతలను వృద్ధిచేయుటకై యవి యేర్పడినవి. ఇవి గ్రామ ప్రజలందరికిని సంబంధించినవి. ఒకవేళ పంచాయతీ పత్రికలను జెప్పించుకొన్న నాపత్రికలను చదువునా కొందరని ప్రశ్నించుచున్నాను? కొన్ని సంస్థానములకు సంవత్సరాదాయము 1కి లక్ష 200 రూపాయలుమాత్రమే కలదు. అట్టి ఆంధ్రదినపత్రిక లేక జనవాణి మున్నగు దినపత్రికల జెప్పించుకొనుచు సంవత్సరమునకు ఏ ఖర్చో వలదా? ఖర్చుచేసిన, జనసామాన్యము [illegible] నిజముగా జ్ఞానసంపాదనకై పత్రికలను జెప్పించుకొనగోరు గ్రామస్థులు కొందరుండిరేని సంవత్సరమునకు రు [illegible] అర్థమేపాయనుండా నొకొన్నను పత్రికలు కులధనముగా జెప్పించుకోవచ్చును. ఇట్లు [illegible] జెప్పించుకొనవలసియుండ నా బాధ్యతను మంచి సులభముగా పంచాయతీ పెద్దలు వెచ్చించి పత్రికల జెప్పించుకొనగోరుట గర్హ్యము.

మద్యపాననిషేధము రాబోవుసం॥న ప్రారంభింపబడవచ్చును

నాయనంతపురములోని పర్యటనములో నామనస్సు నాకర్షించినవిషయ మేమనగా నెచటికి వెళ్లినను ప్రజలు మద్యపాననిషేధము నమలులో పెట్టవలెననికోరుట. ఇదెంతయు నాకు సంతోషము కలిగించుచున్నది. బహుశః గాబోవుసంవత్సరపు బడ్జెట్టులోనే యీయంశము చేర్పబడవచ్చును. కాని యితరమండలములవారి మెప్పుకొఱకు యెక్కువమైన నెట్లుచేయవలనివచ్చునో! ఏడెమ్మిదేండ్లు పిల్లలనంతశీఘ్రకాలములోనే యీపని జరుగునని చెప్పనున్నాను. ఒకకలుసుబోటుతోనే నుద్యపాననిషేధము జరుపవచ్చునని మీరనుకొందురు. కాని అడవుల ఛేధించుటకంటె పెంచుట యెట్లు కష్టమో అట్లే మద్యనిషేధముకంటె ఆదాయమును సరిపుచ్చుకొనుచు దానిని సక్రమముగ నమలులోనికి పెట్టుట కష్టమని మీరు గ్రహింపవలయును.

పెన్నాప్రాజెక్టు

మీరుకోరిన పెన్నాప్రాజెక్టువిషయమై గవర్నమెంటువారాలోచించుచున్నారు. అధికారులపుడే యెస్టిమేట్లనుగూడ తయారుచేయుచున్నారనియు వారనంతపురము కొన్నాళ్లలో సందర్శింపనుద్దేశించుచున్నారనియు నంతకుమేందే శ్రీ కల్లూరు సుబ్బరావుగారు చెప్పిరి. మీరు ఆయధికారులు శీఘ్రకాలములో ప్రాజెక్టును నెరవేర్చునట్లు మీ ప్రతినిధులద్వారా యెత్తిడి కలిగింపవలెను.

తర్వాత శ్రీ హట్టి శంకరరావుగారు మంత్రిగారికి ప్రజలపక్షమున కృతజ్ఞతాభినందనముల జెప్పి మంత్రిగారి మాటప్రకార మందరు కాంగ్రెసుసభ్యులుగా చేరగోరిరి. జయజయధ్వనులు చెలరేగుచుండ మంత్రిగారనుచరులతోపాటు అనంతపురము ఇల్లిరి.

అనంతపురం ప్రజల స్వాగతము

ఆంధ్రరాష్ట్రవిషయ ప్రస్తావన

అనంతపురము, అక్టోబరు 26:—

మద్రాసు ప్రభుత్వ స్థానిక పరిపాలనాశాఖామాత్యులగు శ్రీయుత గోపాల రెడ్డి గారు 25-10-38 రేదీ మధ్యాహ్నం మూడుగంటలకు ధర్మవరమునుండి ఇచటికి వచ్చిరి. యూనిఫార్ బంగళాలో 3-30 వరకూ విశ్రాంతిగైకొనిరి. అప్పుడే జిల్లాకలెక్టరు ఉన్నతోద్యోగారును, పురపాలకసంఘ అధ్యక్షులగు శ్రీకంటం సుబ్బయ్యగార్లు మొదలగు వారు మంత్రిగారిని దర్శించిరి.

కలాశాలా సందర్శనము

విశ్రాంతి అనంతరము గోపాలరెడ్డిగారు రాయలసీమకళాశాలను సందర్శించిరి. కళాశాలా ప్రిన్సిపాలు శ్రీ సి. డి. యస్. చెట్టిగారు మంత్రిగారిని కాలేజిస్థితిగతులను వివరించిచెప్పిరి.

జిల్లాబోర్డు ఉద్యోగుల సన్మానము

సాయంకాలము 4-30 గంటలకు శ్రీవారికి అనంతపురము జిల్లాబోర్డు ఆఫీసులో బోర్డు ఉద్యోగులసన్మానముజరిగెను. జిల్లాబోర్డు సెక్రటరీ బి. కృష్ణస్వామిరావుగారు సంఘపక్షమున సన్మానపత్రము నదివి అర్పించిరి. కార్యభారమున తమకు నుగవర్నమెంటు ఉద్యోగులకును తారతమ్యము లేదుగాన జీతములు మీవి వారితో సమానముగ నివ్వవలెననియు, మమ యుద్యోగములు మీవి రాష్ట్రీయముగ నొనర్చవలెననియు ప్రార్థించిరి.

మంత్రి ప్రత్యుత్తరము

సన్మాన పత్రమునకు ప్రత్యుత్తర మొసగుచూ మంత్రిగారిట్లు చెప్పిరి.

